జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 346 | హైదరాబాద్, మార్చి 08 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# మహిళామణులను ఘనంగా సన్మానించిన స్నేహ గ్రూప్...












హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్నేహా గ్రూప్ ఆధ్వర్యంలో సమాజసేవకు అంకితమైన, అత్యున్నత స్థితిని అధిష్టించిన మహిళా మణులకు ఘనంగా సన్మానించి అవార్డులు అందజేశారు. ఏజీ ఆఫీస్ ఎదురుగా ఉన్న సామ్రాట్ కాంప్లెక్స్ లోని డిక్కీ హాల్ ఫోర్త్ ఫ్లోర్ లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు అధ్యక్షతన వహించగా,ముఖ్య అతిధిగా డిప్యూటీ మేయర్ ఎం. శ్రీలతా శోభన్ రెడ్డి హాజరయ్యారు. ఉమెన్ ఆఫ్ సబ్స్టాన్స్ అవార్డీలుగా ప్రముఖ సైకాలజిస్ట్ డా.చిన్మయి తమ్మారెడ్డి, మేజర్ జయసుధ,సోషల్ యాక్టివిస్ట్ జి.రోజీ, అడ్వకేట్ అండ్ రైటర్ మిసెస్ ఎన్. నర్మద నోములతో పాటూ ఇన్నర్ వీల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ మిసెస్ లీలా చంద్వానికి డా.కె శివభాగ్యారావు ఐఆర్ఎస్ వీఆర్ఎస్ అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా జి హెచ్ ఎం సి డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్ రెడ్డి మాట్లాడుతూ తాను చదువుకునే అప్పటి నుండే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని,తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించాక మొదటి డిప్యూటీ మేయర్ పదవిని తాను చేపట్టటం సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. పని చేయడానికి వయసు ఎప్పుడూ అడ్డంకి కాదని, పురుషులతో సమానంగా నేడు మహిళలు ముందుకు వెళుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతీ పథకం మహిళలకు ఉపయోగపడేలా ముడిపడి ఉండేటట్టు ముఖ్యమంత్రి పథకాలను రూపొందించారన్నారు. తాను మధ్యతరగతి మహిళనే అని కష్టపడితే సాధించలేనిది ఏది లేదనడానికి అవార్డులు అందుకుంటున్న మహిళలే నిదర్శనం అని అన్నారు.

**స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ...**

మహిళ లేకపోతే ప్రపంచమే లేదని,ప్రపంచాన్ని తీర్చిదిద్దే బాధ్యత కూడా మహిళలదే అన్నారు. జనాభాలో మహిళలు ఎంతభాగం ఉన్నారో వారికి ప్రతిఫలాలు కూడా అంతే శాతం లో దక్కాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలకు గౌరవం దక్కినప్పుడే మహిళలకు నిజమైన న్యాయం జరిగినట్లు అన్నారు. స్నేహ సంస్థలలో మహిళలకు సముచిత స్థానం కల్పించామని, సమాజానికి సేవ చేస్తున్న ప్రతీ మహిళను గౌరవించుకోవడం మన ధర్మం అన్నారు. ఎవరైనా సరే సమాజ శ్రేయస్సు కోరి సమస్యల ప్రక్షాళనకు ముందుకు వచ్చే వారికి మాస్టర్ కి ఛానల్ తోడ్పాటునందిస్తుందని అన్నారు. (మిగతా 5లో..)




## మహిళలు అన్నిరంగాల్లో పురోగమించిన నాడే
# దేశాభివృద్ధి సంపూర్ణం: కేసీఆర్

హైదరాబాద్:సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో పురోగమించిన నాడే దేశాభివృద్ధి సంపూర్ణమవుతుందని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు అన్నారు. 'యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః' అనే ఆర్యోక్తికి అనుగుణంగా సామాజిక విలువలను మరింతగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. పురుషుడితో సమానంగా అవకాశాలను అందిపుచ్చుకుంటూ విభిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వమైన విజయాలు నారీశక్తిని చాటుతున్నాయని సీఎం అన్నారు.స్త్రీ శక్తికి చాటే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మహిళాసాధికారతను సంపూర్ణంగా సాధించేందుకు, వారి గౌరవాన్ని పెంపొందిస్తూ , స్త్రీజనోద్ధరణే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుస్తున్నదన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులైన మహిళలకు ప్రత్యేక సెలవును మంజూరు చేసి మహిళలను సమున్నతంగా గౌరవించుకుంటున్నామని పేర్కొన్నారు.తొమ్మిదేండ్ల పాలనలో మహిళల అభ్యున్నతి, సాధికారతే లక్ష్యంగా వారి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలతో తెలంగాణ రాష్ట్రం మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతున్నదని సీఎం తెలిపారు. ఆడబిడ్డ తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుంచి ఆ బిడ్డ జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివాహం, వికాసం, సాధికారత లక్ష్యంగా గొప్ప పథకాలను అమలు చేస్తూ ఆడబిడ్డను కంటికి రెప్పలా రాష్ట్ర ప్రభుత్వం కాపాడుకుంటున్నదని సీఎం వివరించారు. మహిళా సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థవంతమైన కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం వివరించారు.



## కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే కోటా అభ్యర్థులు..

హైదరాబాద్: రాష్ట్ర శాసన మండలి ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. అభ్యర్థులుగా చల్లా వెంకట్రామిరెడ్డి, దేశపతి శ్రీనివాస్, కుర్మయ్యగారి నవీన్ కుమార్‌లను సీఎం కేసీఆర్ ఖరారు చేశారు. ఈ మేరకు వీరిని ఈ నెల 9వ తేదీన నామినేషన్ వేయాల్సిందిగా కేసీఆర్ సూచించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చూసుకోవాల్సిందిగా శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పల్లా రాజేశ్వర్‌రెడ్డిలను కేసీఆర్ ఆదేశించారు. కాగా... రాష్ట్ర సర్కార్ నిర్ణయం మేరకు, గవర్నర్ ద్వారా నామినేట్ అయ్యే ఇద్దరి పేర్లను కేబినెట్ సమావేశం తర్వాత ప్రకటించనున్నారు



# అరుణ్ పిళ్లై ఎమ్మెల్సీ కవితకు బినామీ..
## రిమాండ్ రిపోర్టులో ఈడీ



దిల్లీ: దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన అరుణ్ పిళ్లై 17 పేజీల రిమాండ్ రిపోర్డులో ఈడీ కీలక విషయాలు వెల్లడించింది. ఎమ్మెల్సీ కవితకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో అరుణ్ పిళ్లై అన్నీ తానై వ్యవహరించాడని పేర్కొంది. సౌత్ గ్రూప్ ఎమ్మెల్సీ కవిత, అరబిందో ఫార్మా ప్రమోటర్ శరత్రెడ్డితోపాటు వైకాపా ఎంపీ మాగుంట కుమారుడు రాఘవ ఉన్నారు. సౌత్ గ్రూప్ ప్రతినిధులుగా అరుణ్ పిళ్లై, అభిషేక్, బుచ్చిబాబు ఉన్నారు. కవితకు లబ్ధి కోసం ఆరుణ్ పిళ్లై అన్నీ తానై వ్యవహరించారు. అప్ నేతలు, సౌత్ గ్రూప్ వ్యక్తులకు మధ్య పిళ్లై సయోధ్య కుదిర్చారు. ఆప్ నేతలకు రూ.100 కోట్లు ఇచ్చినట్లు పిళ్లై దర్యాప్తులో అంగీకరించారు. రూ.100 కోట్లు పెట్టుబడి పెట్టి రూ.292 కోట్లు సంపాదించారు. తాను కవిత బినామీ అని అరుణ్ విచారణలో పలు మార్లు చెప్పారు. ఇదే విషయాన్ని మరి కొందరు కూడా చెప్పారు. మద్యం విధానం రూపకల్పనలో అతడు కీలక పాత్ర పోషించారు. 12శాతం లాభం చేకూర్చడంలోనూ ఆయన పాత్ర ఉంది. తన రిపోర్టులో పేర్కొంది. సౌత్రగ్రూప్ వ్యక్తుల సంస్థలన్నీ కలిసి రూ.3,500 కోట్ల వ్యాపారం చేశాయని ఈడీ తెలిపింది. 12శాతం లాభంగా రూ.420కోట్లు వస్తే అంతా పంచుకున్నారని పేర్కొంది.




## మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం.. : కేటీఆర్

హైదరాబాద్ : వ్యాపారులు, పెట్టుబడులకు రాష్ట్రంలో అద్భుతమైన వాతావరణం ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఇటీవల బయో ఏషియా సదస్సు విజయవంతంగా నిర్వహించుకున్నాం అని తెలిపారు.

(మిగతా 5లో..)

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా!
జై భీమ్
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేద్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బి.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## యూపీలో వీధి పశువుల సమస్య

లక్నో, మార్చి 7, :వీధి కుక్కల స్వైరవిహారం చూశాం. ఇప్పటికే చాలా మంది రక్తాన్ని కళ్ల చూశాయి. అయితే ఉత్తర్‌ప్రదేశ్‌లో వీధి పశువులతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పశువుల నుంచి రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వాటిని నుంచి పంటను కాపాడుకోవడానికి నానా బాధలు పడాల్సి వస్తోంది. వీధి పశువులు ఉత్తర్‌ప్రదేశ్‌లో సమస్యలు సృష్టిస్తున్నాయి. మందలతో కలిసి పంటలపై దాడి చేసి నాశనం చేస్తున్నాయి. రాత్రికి రాత్రే పంటంతా నాశనమైన ఘటనలు కూడా ఉన్నాయి. ఈ సమస్య రైతులకే కాదు ప్రభుత్వానికి కూడా తలనొప్పిగా మారింది. అందుకే ప్రభుత్వం వీధి పశువుల సంరక్షణకు చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. వీధి పశువుల నుంచి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాటి సంరక్షణకు ప్రత్యేకంగా గోసంరక్షణ శాలలను ఏర్పాటు చేసింది. అయినప్పటికీ పశువులు మాత్రం పంట పొలాలపై దాడులు చేస్తూనే ఉన్నాయి. అందుకే రైతులు కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. పంట పొలాలపై పశువుల దాడిని నియంత్రించేందుకు పొలాల చుట్టూ ఫెన్సింగ్ వేస్తున్నారు. ఫెన్సింగ్‌తోపాటు సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకుంటున్నారు. నిరంతరం వాటిని పర్యవేక్షించేందుకు ఉద్యోగులను నియమించుకుంటున్నారు. మరికొందరు సోలార్ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. దీని వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు, స్థానిక ప్రజలు భయపడుతున్నారు. తెలియని వారెవరైనా ఈ ఫెన్సింగ్‌కు తగిలితే పెను ప్రమాదం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వీధి పశువుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోంది. ప్రత్యేక పశు సంరక్షణ శాలలు ఏర్పాటు చేశామని గుర్తు చేస్తోంది. ఆ సంరక్షణ శాలలు నిర్వహిస్తున్న వ్యక్తులు మాత్రం వీటిపై పెదవి విరుస్తున్నారు. ప్రతి పశువుకు 30 నుంచి 50 రూపాయలు ఇస్తున్నారని ఇది సరిపోవడం లేదంటున్నారు. అందుకే వాచి సంరక్షణ బాధ్యతలు చూసుకోలేకపోతున్నట్టు చెబుతున్నారు.

## చుర్రు మంటున్న ఎండలు

హైదరాబాద్, మార్చి 7, :తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మార్చి లోనే మాడ్చేస్తున్నాయి. మార్చి మొదటి వారంలోనే తెలంగాణలోని పలు ప్రాంతాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ కు చేరుకున్నాయి. ఎల్ నినా ప్రభావంతో ఈ ఏడాది ఎండలు అధికం అని వాతావరణ శాఖ ముందుగానే ప్రకటించినా ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలను మాత్రం ఎవరూ ఊహించలేదు. నడి వేసవిలో ఏర్పడే తుపానుల కారణంగా కొద్ది పాటి ఉపశమనం ఉంటుందన్న ఆశలను కూడా ప్రతి తుపాను పరిస్థితులు కలిగే అవకాశం లేకుండా చేస్తాయని కూడా వాతావరణ శాఖ పేర్కొంది. మార్చి మొదటి వారంలోనే 40 డిగ్రీలకు చేరిన ఎండలు.. నడి వేసవి వచ్చే సరికి 50 డిగ్రీల సెల్సియస్ లకు చేరుకునే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా ఏప్రిల్ మధ్య నాటికి జోరందుకోవలసిన శీతల పానియాల విక్రయాలు ఇప్పటికే పీక్స్ కు చేరుకున్నాయంటే పరిస్థితిని ఊహించుకోవచ్చు.మార్చి మొదటి వారంలోనే ఎండలిలా మాడ్చేస్తుంటే.. ఇక ఏప్రిల్, మే నెలలలో, రోహిణీ కార్తెలో రోళ్లే పగులుతాయా అన్నంత ఆందోళన వ్యక్తమౌతోంది. ఇక ఎండలకు తోడు యాంటీ తుపాన్ (ప్రతి తుపాన్) పరిస్థితుల కారణంగా వాతావరణంలో తేమ తగ్గిపోయి, వడగాలులు వీసే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. వాతావరణ శాఖ అంచనా ప్రకారం ఈ ఏడాది ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదౌతాయి.ఇప్పటికే ఉదయం 8 గంటలకే ఎండ చుర్రుమంటోది.. మధ్యాహ్నం అయ్యేసరికి రోడ్లు నిర్మానుష్యంగా మారిపోతున్నాయి. మండే ఎండల కారణంగా ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉంది. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## బంగారం వద్దు.. ఇల్లే ముద్దు

ముంబై, మార్చి 7, :భారతీయులకు బంగారం అంటే అమిత ప్రేమ. ముఖ్యంగా భారతీయ మహిళలకు ఈ ప్రేమ ఇంకాస్త ఎక్కువే ఉంటుంది. వాళ్ల దగ్గర డబ్బు ఉంటే చిన్నపాటి బంగారు ఆభరణమైన కొనుక్కుంటారు. లేదా, ఆ డబ్బుకు మరికొంత అప్పు కలిపి, ఇంకాస్త పెద్ద పసిడి వస్తువు తెచ్చుకుంటారు. అటు ఆభరణంగాను, ఇటు ఆపద సమయాల్లో ఆదరువుగానూ ఉండడం వల్ల బంగారం అంటే మక్కువ ఎక్కువ. అయితే, మారుతున్న కాలంతో పాటు మహిళల మనోగతం కూడా మారుతోంది. ముఖ్యంగా, కరోనా కాలం తర్వాత అతివల అభిప్రాయాల్లో వైవిధ్యం కనిపిస్తోంది. మన దేశంలోని మహిళలు ఇప్పుడు బంగారం, వెండి ఆభరణాల కంటే స్థిరాస్తి కోసం పెట్టుబడులు పెట్టడానికే ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ మీద కూడా పెద్దగా ఇంట్రెస్ట్ చూపడం లేదు. రియల్ ఎస్టేట్ కంపెనీ కన్సల్టెంట్ అనరాక్ సర్వేలో ఈ విషయాలు వెల్లడడ్డాయి. మహిళలు ఇష్టపడే పెట్టుబడి ఎంపికలకు సంబంధించి అనరాక్ సంస్థ సర్వే జరిపింది. వినియోగదార్ల సర్వే నివేదిక ప్రకారం... 65 శాతం మంది మహిళలు రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడుల వైపు మొగ్గు చూపారు. 20 శాతం మంది స్టాక్స్‌ను ప్రిఫర్ చేశారు. 8 శాతం మంది మాత్రమే బంగారంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇష్టపడ్డారు. 7 శాతం మంది ఇంతులు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడులు పెట్టేందుకు తమ డబ్బును వినియోగిస్తామన్నారు. ఈ వినియోగదార్ల సర్వేలో సుమారు 5,500 వేల మందిని ప్రశ్నించగా, వారిలో 50 శాతం మంది మహిళలు ఉన్నారు. అన్‌రాక్ సర్వే నివేదిక ప్రకారం... రూ. 45 లక్షల కంటే ఎక్కువ విలువైన ఇంటి కోసం 83 శాతం మంది మహిళలు చూస్తున్నారు. 36 శాతం మంది మహిళలు రూ. 45–90 లక్షల మధ్య 'బడ్జెట్ రేంజ్'లో ఉన్న ఇంటిని ఇష్టపడుతున్నారు. అలాగే, రూ. 90 లక్షల నుంచి రూ. 1.5 కోట్ల ధర ఉన్న 'ప్రీమియం హౌస్' ఉంటే బాగుంటుందని 27 శాతం మంది అన్నారు. రూ. 1.5 కోట్ల కంటే ఎక్కువ ధర ఉన్న 'లగ్జరీ హోమ్' 20 శాతం మంది ఛాయిస్‌గా ఉంది. రూ. 45 లక్షల లోపు ఇళ్లను కొనుగోలు చేయాలనే కోరికను వ్యక్తం చేసిన మహిళల సంఖ్య చాలా తక్కువగా ఉంది.వినియోగదార్ల సర్వే ఆధారంగా అనరాక్ గ్రూప్ వైస్ చైర్మన్ సంతోష్ కుమార్ ఏం విశ్లేషించారంటే.. "గత 10 సంవత్సరాలుగా, రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ ప్రధాన కొనుగోలుదార్లుగా మహిళలు ఎదిగారు. వీరిలో పట్టణ ప్రాంతాల్లోని మహిళలు కూడా ఉన్నారు. పెద్ద పెద్ద ఇళ్ల నుంచి, గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇళ్ల వరకు మహిళలు ప్రాధాన్యత ఇస్తున్నారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టే మహిళల సంఖ్య పెరుగుతోంది. నివాస సంబంధిత పెట్టుబడులతో ఇళ్లు కొనుగోలు చేసే వారి నిష్పత్తి 82:18 నుంచి 77:23 కి మారింది".

# రష్యాతో ఆయిల్ బంధం..

ఇండియా ఆయిల్ దిగుమతుల్లో సరికొత్త రికార్డ్ క్రియేట్ అయింది. సంప్రదాయ ముడిచమురు సరఫరాదారులు అయిన ఇరాక్, సౌదీ అరేబియాల కన్నా అధికంగా రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుంది భారత్. ఫిబ్రవరిలో ఈ దిగుమతులు రికార్డ్ స్థాయికి చేరుకున్నాయి. ఫిబ్రవరి నెలలో రికార్డ్ స్థాయిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పెరిగింది. ప్రస్తుతం 35 శాతం చమురు దిగుమతుల వాటాను రష్యా దక్కించుకుంది.ఎనర్జీ కార్గో ట్రాకర్ వోర్టెక్సా ప్రకారం, భారతదేశం దిగుమతి చేసుకున్న మొత్తం చమురులో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ సరఫరా చేయడం ద్వారా వరసగా ఐదో నెల అతిపెద్ద చమురు సరఫరాదారుగా రష్యా నిలిచింది. ఫిబ్రవరి 2022 రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముందు భారత చమురు దిగుమతుల్లో రష్యా కేవలం 1 శాతం కన్నా తక్కువ మార్కెట్ వాటాను కలిగి ఉండేది. ప్రస్తుతం ఏకంగా 35 శాతం వాటాతో ఏకంగా రోజుకు 1.62 మిలియన్ బ్యారెళ్లకు పెరిగింది.చైనా, అమెరికా తర్వాత ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారుగా భారత్ ఉంది. ఉక్రెయిన్ యుద్ధ ఫలితంగా పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించాయి. దీంతో తను ఆర్థికంగా



నిలబడేందుకు మిత్రదేశం భారత్ కు డిస్కౌంట్ పై రష్యా ముడిచమురును ఎగుమతి చేస్తోంది. ఇదే సమయంలో సౌదీ నుంచి భారత్ చమురు దిగుమతులు 16 శాతం తగ్గగా, అమెరికా నుంచి చమురు దిగుమతి 38 శాతం తగ్గింది. దశాబ్దాలుగా భారత్ కు చమురు దిగుమతిదారులుగా ఉన్న సౌదీ అరేబియా, ఇరాక్ నుంచి కొనుగోలు చేసి చమురు కన్నా ఇప్పుడు రష్యా నుంచే భారత్ అధికంగా కొనుగోలు చేస్తోంది.ప్రస్తుతం గణాంకాల ప్రకారం ప్రతీరోజూ రష్యా నుంచి 1.6 మిలియన్లు, ఇరాక్ నుంచి 9,39,921 బ్యారెల్స్, సౌదీ నుంచి 6,47,813 బ్యారెళ్లు, అమెరికా నుంచి 4,04,570 బ్యారెళ్లను ఇండియా దిగుమతి చేసుకుంటోంది. 16 నెలల కనిష్టానికి సౌదీ, ఇరాక్ సరఫరాలు పడిపోయాయి. యూరప్ దేశాలు రష్యా ఆయిల్ ను కొనుగోలు చేయడం మానేసిన తర్వాత ఆ స్థానాన్ని ఇండియా భర్తీ చేస్తోంది. ఏడాదిగా ఉక్రెయిన్ పై రష్యా దండయాత్ర భారత్ కు పరోక్షంగా మేలు చేస్తోంది. ఇప్పటికే ఈ యుద్ధంపై భారత్ తటస్థ వైఖరి అనుసరిస్తుండటం రష్యాకు కలిసి వస్తోంది. యూఎస్ తో పాటు పశ్చిమదేశాలన్నీ ముప్పేటదాడి చేస్తున్న వేళ భారత్ వైఖరి రష్యాకు ఉపయోగపడుతోంది. దీంతో పాటు రష్యాకు భారత్ మరో మేలు కూడా చేస్తోంది. రష్యా చమురును ఇతర దేశాలు కొనకుండా పశ్చిమదేశాలు ఆంక్షలు విధిస్తున్న వేళ.. ఆ చమురును డిస్కౌంట్ పై కొనుగోలు చేసేందుకు ముందుకొస్తోంది. దీంతో ఆ మేరకు రష్యాకు ఆర్థికంగా లాభం కలగబోతోంది. ఫైనల్ గా ఇది భారత్ కు కూడా భారీగా మేలు చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు మండిపోతున్నాయి. రష్యా–ఉక్రెయన్ యుద్ధాన్ని బూచిగా చూపి చమురు ధరలు పెంచేస్తున్న పరిస్థితి. ఇలాంటి తరుణంలో రష్యా నుంచి చౌక ధరకు లభిస్తున్న చమురును కొనుగోలు చేయడం భారత్ కు అన్నివిధాలా మేలు చేయబోతోంది. ప్రభుత్వానికి ఆయిల్ పూల్ లోటు పూడ్చుకోవడంతో పాటు చమురు సంస్థలు కూడా ఆర్థికంగా బలోపేతం కాబోతున్నాయి. అటు వినియోగదారులకు సైతం తక్కువ ధరకు పెట్రోల్ సరఫరా చేస్తే వారికి కూడా మేలు జరుగుతోంది. అలా ఎటు చూసినా భారత్ కు ఇది శుభసూచికంగానే మారింది.రాయితీ మీద రష్యా అందిస్తున్న ముడి చమురు కారణంగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో (2022 ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు) సుమారు $2.5 బిలియన్లను ఆదా చేసే అవకాశం ఉందని ఇండియాట్రేడ్ డేటా చూపిస్తోంది. ప్రపంచంలో మూడో అతి పెద్ద ముడి చమురు వినియోగదారు భారతదేశం. 2022 ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 31 కాలంలో, అన్ని దేశాల నుంచి మన దేశం దిగుమతి చేసుకున్న ముడి చమురు సగటు ధర బ్యారెల్‌కు 99.2 డాలర్లుగా తేలింది. రష్యా పంపిన క్రూడ్‌ను ఈ లెక్కల్లోంచి తీసేస్తే, సగటున ఒక్కో బారెల్ ధర 101.2 డాలర్లగా ఉంది. రష్యన్ చౌక చమురు దిగుమతి వల్ల భారత్‌కు సగటున మిగిలింది ఒక్కో బ్యారెల్‌కు 2 డాలర్లు (101.2 డాలర్లు – 99.2 డాలర్లు) మాత్రమే. 2022 చివరి 9 నెలల కాలంలో భారతదేశ చమురు దిగుమతుల మొత్తం విలువ 126.51 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇతర దేశాల ముడి చమురుకు చెల్లించే సగటు ధరను, ఇండియన్ రిఫైనర్లు రష్యన్ చమురు కోసం చెల్లించినట్లయితే, చమురు దిగుమతి బిల్లు సుమారు 129 బిలియన్ డాలర్లుగా లేదా 2 శాతం ఎక్కువగా ఉండేదని విశ్లేషణ చెబుతోంది. ఇదే కాలంలో రష్యా నుంచి చమురు దిగుమతుల విలువ సుమారు 22 బిలియన్ డాలర్లు. 2022 ఏప్రిల్–డిసెంబర్‌లో భారతదేశానికి రష్యా పంపిన ముడి చమురు సగటు ధర బ్యారెల్‌కు 90.9 డాలర్లుగా ఉంది. రష్యాయేతర దేశాల లెక్కలతో పోలిస్తే బ్యారెల్ ధర దాదాపు 10.3 డాలర్లు తక్కువ. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్న ముడి చమురు సగటు ధరపై 10.1% డిస్కౌంట్‌కు ఇది సమానం. ఈ లెక్క కూడా బాగానే కనిపిస్తున్నా, వివిధ నివేదికల్లో రాసుకొచ్చిన డిస్కౌంట్ల కంటే ఇది చాలా తక్కువ.

# కాలుష్యాన్ని నియంత్రించే దిశగా ఆర్టీసీ చర్యలు



హైదరాబాద్, మార్చి 7,:తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ కాలుష్యాన్ని నియంత్రించే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు 550 విద్యుత్ బస్సులకు ఒలెక్ట్రా కంపెనీకి ఆర్డర్ ఇచ్చింది. మేఘ ఇంజినీరింగ్ కంపెనీ అనుబంధ విద్యుత్ బస్సుల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ మరో భారీ ఆర్డర్ దక్కించుకుంది. టీఎస్ ఆర్టీసీ నుంచి 550 ఎలక్ట్రిక్ బస్సుల తయారీకి తమకు భారీ ఆర్డర్ లభించినట్లు సోమవారం ఓ ప్రకటనలో ఒలెక్ట్రా కంపెనీ తెలిపింది. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇంత మొత్తంలో ఆర్డర్ రావడం ఇదే తొలిసారి అని, తమ కంపెనీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఒలెక్ట్రా గ్రీన్‌కు చెందిన 40 బస్సులను వివిధ ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు టీఎస్ ఆర్టీసీ నడుపుతోంది. ఈ ఆర్డర్‌లో 500 లో ఫ్లోర్ ఇంట్రాసిటీ ఈ–బస్సులతో పాటు 50 స్టాండర్డ్ ఫ్లోర్ 12 మీటర్ల ఇంటర్‌సిటీ కోచ్‌లను తెలంగాణ ఆర్టీసీ సంస్థకు అందించనున్నట్లు సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కేవీ ప్రదీప్ వెల్లడించారు. అయితే తమకు వచ్చిన ఆర్డర్ ను దశలవారీగా బస్సులను అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్టీసీ తీసుకున్న నిర్ణయాన్ని ప్రశంసించారు. వాయు, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా టీఎస్ ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ బస్సులు అందుబాటులోకి వస్తే రెండు రకాల కాలుష్యాలు కొంతలో కొంత తగ్గుతాయన్నారు. కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా విద్యుత్ బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నామని టీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. వచ్చే రెండేళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 3400 విద్యుత్ వాహనాలను అందుబాటులోకి తీసుకు రానున్నామని చైర్మన్ తెలిపారు. 2025 నాటికి హైదరాబాద్ నగరమంతా విద్యుత్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నామని టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. కాలుష్య రహిత వాహనాల వినియోగంలో భాగంగా 550 బస్సులను తొలి దశలో అందుకోనున్నట్లు వెల్లడించారు.బెస్ట్ ఎలక్ట్రిక్ బస్సుల తయారీ కంపెనీ ఒలెక్ట్రా మొత్తం 550 విద్యుత్ బస్సులకు గానూ టీఎస్ ఆర్టీసీ ఆర్డర్ అందుకుంది. ఇందులో 50 ఇంటర్‌సిటీ బస్సులను హైదరాబాద్ నుంచి విజయవాడకు నడపాలని ఆర్టీసీ భావిస్తోంది. ఎందుకంటే ఎయిర్ కండీషన్ కలిగిన ఈ బస్సులు ఒక్కసారి ఛార్జింగ్ తో దాదాపు 325 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తాయి. ఈ ఆర్డర్ లో మిగిలిన 500 బస్సులను హైదరాబాద్ పరిధిలో అందుబాటులోకి తేనున్నారు. ఈ బస్సులు ఒక్కసారి ఛార్జ్ చేస్తే 225 కిలోమీటర్లు ప్రయాణిస్తాయి. రాష్ట్రంలోనే మొదటిసారిగా ఏసీ స్లీపర్ బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అందుబాటు లోకి తీసుకువస్తోంది. ప్రయాణికుల సౌకర్యార్థం సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి మరింతగా చేరువ అయ్యేందుకు ఏసీ స్లీపర్ బస్సులను రూపొందించింది. ప్రైవేట్ బస్సులకు ధీటుగా రూపొందించిన 16 కొత్త ఏసీ స్లీపర్ బస్సులు అందుబాటు లోకి రాబోతున్నాయి. కర్ణాటకలోని బెంగళూరు, హుబ్లీ, ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, తిరుపతి, తమిళనాడు లోని చెన్నై మార్గాల్లో ఈ బస్సులను సంస్థ నడపనుంది. నాన్ ఏసీ స్లీపర్ బస్సుల మాదిరి గానే ఏసీస్లీపర్ బస్సులకు 'లహరి' గా సంస్థ నామకరణం చేసింది.

# ఎన్నికలకు సిద్ధమౌవుతున్న వారసులు

హైదరాబాద్, మార్చి 7, :భారత రాష్ట్ర సమితి ఎన్నికలకు సిద్ధమవుతోంది. అయితే తాము పోటీకి రెడీ అంటున్నవారసుల సంఖ్య ఎక్కువగా ఉంది. తమకు వద్దని తమ వారసులకు టిక్కెట్లు ఇవ్వాలని సీనియర్లు చాలా మంది కేసీఆర్‌కు విజ్ఞాపనలు చేస్తున్నారు. అయితే కేసీఆర్ ఎంత మంది విజ్ఞప్తులకు ఒప్పుకుంటారన్నది ఇప్పుడు కీలకంగా మారింది. వారసులకు ఇస్తే ఎక్కడ ప్రజలు తిరస్కరిస్తారోననే సందేహం... ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలనే ఎన్నికల్లో రిస్క్ చేయకూడదనే మరో పట్టుదల బీఆర్ఎస్ పెద్దల్లో ఉన్నట్లుగా తెలుస్తోంది. దీంతో వారసులకు ఈ సారి ఛాన్స్ ఇవ్వకపోవచ్చని చెబుతున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం ఎమ్మెల్యేగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా ఛాన్స్ దక్కించుకున్నారు. మేడ్చల్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మల్లారెడ్డి కూడా కేసీఆర్ క్యాబినెట్ లో స్థానం పొందారు. ఈ ఇద్దరు నేతలు వచ్చే ఎన్నికల్లో తనయులను బరిలో దింపాలని ప్లాన్ చేస్తున్నారు. మంత్రి సబితారెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డి 2014లోనే చేవేళ్ల ఎంపీగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఈ సారి రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. మంత్రి కేటీఆర్ కోటరీలో కీలకంగా వ్యవహరిస్తున్న కార్తీక్ రెడ్డి అధిష్టానం తప్పనిసరిగా ఎమ్మెల్యేగా ఛాన్స్ ఇస్తుందనే ఆశతో ఉన్నారు. ఇక మంత్రి మల్లారెడ్డి తన ఇద్దరు తనయులు భద్రారెడ్డి, మహేందర్ రెడ్డి లకు రాజకీయ భవిష్యత్ కల్పించాలని వ్యూహాలు రచిస్తున్నారు. ఇద్దరిలో ఒక్కరికైనా ఏదో ఒకచోట ఛాన్స్ ఇస్తారని మల్లారెడ్డి లెక్కలు వేసుకుంటున్నారు. ఎమ్మెల్యేలు సైతం తమ తనయులకు రూట్ క్లియర్ చేసే పనిలో ఉన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇప్పటికే కొడుకు ప్రశాంత్ రెడ్డితో నియోజకవర్గమంతా పాదయాత్ర చేయిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీకి రెడీ అని క్యాడర్ కు క్లియర్ కట్ సంకేతాలు ఇచ్చేశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు తన తనయుడు రోహిత్ రావు ను వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా బరిలో దింపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు రోహిత్ రావు నిర్వహిస్తున్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తన తనయుడు రవి యాదవ్ కు వచ్చే ఎన్నికల్లో ఛాన్స్ ఇవ్వాలని అధిష్టానానికి విన్నవించుకున్నారు. అయితే మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి షాబాద్ జడ్పీటీసీగా



ఉన్న తన సోదరుడి కుమారుడు పట్నం అవినాశ్ రెడ్డిని షాద్ నగర్ లో పోటీ చేయించేందుకు కసరత్తు చేస్తున్నారు.బీజేపీ కూడా వచ్చే ఎన్నికల్లో రాజకీయ వారసులకే ఛాన్స్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాలమూరు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి తనయుడు మిథున్ రెడ్డిని షాద్ నగర్ నుంచి పోటీ చేయించాలని భావిస్తున్నారు. శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ కొడుకు రవి యాదవ్ ఈ సారి టికెట్ దక్కించుకోవాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. అయితే కాంగ్రెస్ లో మాత్రం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వారసుల్ని బరిలో దించగల పరిస్థితులు కనిపించడం లేదు. మొత్తంగా వారసులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ హైకమాండ్ ఆశీస్సులే లభించాల్సి ఉంది.

## హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలి: జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



వికారాబాద్ బ్యూరో 07 మార్చి ప్రజాపాలన : హెూలీ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం హెూలీ పండుగ సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ కుటుంబ సభ్యులతో పాటు జిల్లా అధికారులతో కలిసి రంగులు పూసుకొని హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవి, జిల్లా గణాంక శాఖ అధికారి నిరంజన్ రావు కలెక్టర్ క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలసి హెూలీ పండుగను ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా హెూలీ వేడుకలు: పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి



మంచిర్యాల టౌన్, మార్చి 07, ప్రజాపాలన : హెూలీ వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఈ హెూలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపి, రంగులమయం చేయాలని పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో హెూలీ సంబరాల్లో పాల్గొని పోలీస్ అధికారులకు సిబ్బంది ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ ఐపీఎస్, మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్, పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్, గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్, జైపూర్ ఎసిపి నరేందర్, మంచిర్యాల ఏసిపి తిరుపతి రెడ్డి, బెల్లంపల్లి ఏసిపి సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని కళ్యాణం అభినందనీయం..: డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్



తల్లాడ, మార్చి 7 (ప్రజాపాలన న్యూస్): శ్రీకృష్ణ పరమాత్ముని ద్వారా భగవద్గీత సృష్టించబడిందని, జగత్ కళ్యాణం కొరకు మహాభారత యుద్ధం జరిపించారని, మనం చేసుకున్న కర్మల ఫలితంగా మన జనన మరణాలు నిర్ణయించబడతాయని లోకానికి చాటి చెప్పిన మహా పురుషుని కళ్యాణం ప్రపంచ శాంతికి దోహదపడుతుందని డిసిసిబి డాక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. మంగళవారం పౌర్ణమి సందర్భంగా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో చెన్ను భాస్కర్,కళావతి దంపతులచే శ్రీకృష్ణుని కళ్యాణం, నారాయణపురం గ్రామంలో మండపంలో శ్రీకృష్ణుని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా తోరణాలతోమండపం అలంకరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ యాదవ కుల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణ పరమాత్ముడు యొక్క కళ్యాణం ప్రతి సంవత్సరం ఇదే రోజున ఆనవాయితీగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు వాగదాని రామకృష్ణ యాదవ్, చిర్ర లింగయ్య పెద్ద మింగిరాజు, పూల వెంకన్న, బాల యేసు,శివకృష్ణ, గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత, ఉపసర్పంచ్ గోవిందు, పంపాద్రి, బుజ్జి, కోసూరి సురేష్, గోపయ్య, పాల్గొన్నారు.

# ధరలు పెరిగినాయని ధర్నాలు ఎందుకు..?

## కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



రాయికల్,మార్చి 07 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రజలపై అప్పుల భారం మోపడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు.మంగళవారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను అమలు పరచకుండా,రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల రూ. ల అప్పులు చేసి ప్రజలపై అప్పుల భారం మోపడంతో ఒక్కొక్కరిపై లక్ష రూ:ల అప్పుతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని వాపోయారు.వంట గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు పెరిగినయని రాష్ట్ర ప్రభుత్వం ధర్నాలు చేపట్టే బదులు రాష్ట్రం విధించే పన్నును మినహాయిస్తే ప్రజలపై ధరల భారం తగ్గుతుందని సూచించారు. కేంద్రాన్ని నిందించడానికే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ధరల భారాన్ని తగ్గించే ప్రణాళిక చేపట్టడం లేదన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతాంగానికి రుణమాఫీ లు చేపట్టకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరిచేందుకే తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే హాత్ సే హాత్ జొడో పాదయాత్రను మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు,యువత స్వచ్ఛందంగా పాల్గొని జోడోయాత్రను విజయవంతం చేయాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు.అనంతరంరాయికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మమతకు, కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లామహిళా ఉపాధ్యక్షురాలుగా మాజీ జడ్పిటిసి గోపి మాధవి ఎంపికైనట్లు తెలుపుతూ ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సాలువాతో సన్మానించి, నియమాకా పత్రాలను అందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు రవీందర్ రావు, రమేష్ , కార్యదర్శి మహేందర్ గౌడ్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్ రెడ్డి, దివాకర్ రెడ్డి ,మున్ను,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి అర్ధ శతాబ్ది వార్షిక బ్రహ్మోత్సవాలు




మేడిపల్లి, మార్చి 7 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్లోని ఇందిరానగర్లో నెలకొన్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో అర్ధ శతాబ్ది వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలను ఆలయ కమిటీ,ఈవో, మరియు అర్చకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల్లో స్వామి వారి కళ్యాణ మహెూత్సవానికి ముఖ్యఅతిధులుగా మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి సతీసమేతంగా, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం సత్య చంద్రారెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ కోట్ల నరసింహారెడ్డి, ఆలయ సిబ్బంది మురళీధర్ రావు, శంకర్, గ్రంధాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి,చర్లపల్లి కార్పొరేటర్ బొంతూ శ్రీదేవి, మాజీ మేయర్ బొంతూరామ్మోహన్, మాజీ కార్పొరేటర్లు గంధం జ్యోత్న నాగేశ్వర్ రావు, గొల్లురి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు గడ్డం రవికుమార్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కంచర్ల సోమిరెడ్డి, జె సి బి రాజు, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో హెూలీ వేడుకలు



జన్నారం, మార్చి 07, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో హెూలీ వేడుకలు ఆకట్టుకున్నాయి. మంగళవారం మండల కేంద్రంలో జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో చిన్నారులు యువకులు పెద్దలు మహిళలు హెూలీ సంబరాలు ఆనందోత్సవం మధ్య ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని హెూలీ పండుగ నిర్వహించుకున్నారు. మండల ప్రజలు పలు రకాల రంగు ఒకరికి ఒకరు పూసుకుని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రకరకాల రంగులతో చిన్నారులు పెద్దలు తోటి వారికి రంగులు పూస్తూ కేరింతల మధ్య హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు. మండల పలువురు ప్రముఖులు హెూలీ సంబరాల్లో పాలుపంచుకుంటూ ఉత్సాహాన్ని తెచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని చిన్నారులు, యువకులు, పెద్దలు, మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

## శంకరపట్నంలో ఘనంగా హెూలీ సంబరాలు



శంకరపట్నం07 ప్రజాపాలన రిపోర్టర్శంకరపట్నం మండల కేంద్రంలో ఆదర్శ యూత్, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా మత సామరస్యం విరజిల్లేలా ప్రజలు యువకులు చిన్న పెద్ద అని తేడాలేకుండా రంగులు మయంలో చిరునవ్వులతో హెూలీ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏనుగుల అనిల్ ఆదర్శ యూత్ అధ్యక్షుడు బొంగొని అభిలాష్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వంగోజు సంపత్ సీనియర్ క్రీడాకారులు గుర్రం శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, ఇలియాస్, సురేష్, చెరుకు శివ, సదానందం తోపాటు గ్రామస్తులు తదితరులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు

## శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



రాయికల్, మార్చి 07 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం చింతలూరు గ్రామంలో జరిగిన శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహెూత్సవానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంవద్ద 5 లక్షల రూ.ల నిధులతో కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ చైర్మన్ భూమారావు, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, కార్యదర్శి తలారిరాజేష్, మండల రైతు బంధుసమితి కన్వీనర్ మోహనరావు, భూపతిపూర్ గ్రామసర్పంచ్ చంద్రశేఖర్ భక్తులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్ రావు



మేడిపల్లి, మార్చి 7 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా వివేక్ నగర్ కమ్యూనిటీ హాలు ఆవరణలో వేస్తున్న రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు పర్యవేక్షించారు. పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా నాణ్యత ప్రమాణాలను పాటించాలని వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ కు కార్పొరేటర్ సూచించారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 08, మార్చి 2023

# సామాజిక హింసపై చట్టమేదీ?

శ్రామిక మహిళలు చేసిన అసాధారణ పోరాటాలకు సంకేతంగా కొనసాగిన ప్రతిపాదనలతో మార్చి 8 మొదలైంది. ఈ నేపథ్యంగానే ఇంటర్నేషనల్ ఉమెన్ సోషల్ కాన్ఫరెన్స్‌లో కమ్యూనిస్టు నాయకురాలు క్లారా జెట్కిన్ మార్చి '8' అంటే శ్రామిక మహిళా పోరాట ఉత్సవ దినంగా జరుపుకోవాలని చాలా స్పష్టంగా ప్రకటించడం జరిగింది. శ్రమలో పుట్టి, శ్రమలో పెరిగిన శ్రమైక జీవన సౌందర్యంగా బతికే మహిళాభివృద్ధి పోరాట దినమే మార్చి '8'. ఈ మార్చి 8ని ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక మహిళలకంటే శ్రామికేతర మహిళలే ఫాషన్ పరేడ్‌గా, ఆడంబరంగా, అట్టహాసంగా ఘనంగా జరుపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వేల యేండ్ల తరబడి శ్రామిక మహిళలు మానవ హక్కుల కోసం, రాజకీయార్థిక సామాజిక, సాంస్కృతిక సమానత్వాల కోసం పోరాడుతూనే ఉన్నారు. పారిశ్రామిక విప్లవం వల్ల అమెరికా, యూరప్ దేశాల్లో 8 గంటల పనిదినాల కోసం, కనీస వేతనాల కోసం మహిళా కార్మికులు ప్రాణత్యాగాలు చేసి పోరాటాల స్ఫూర్తిని, చైతన్యాలను అందించారు. 1857 మార్చి '8' న్యూయార్క్‌లో మహిళా కార్మికులు చిందించిన రక్తపు దినాన్ని అంతర్జాతీయ శ్రామిక మహిళా దినంగా మార్చి '8' ప్రకటించబడింది. మే డేను (మే ఫస్టు) ప్రపంచ కార్మికుల రోజుగా కార్మికుల ఆధ్వర్యంలోనే సాధారణంగా పాటిస్తారు. యాజమాన్యాలు ప్రత్యక్షంగా మే డేలు జరపరు. కానీ మార్చి 8ని శ్రామిక మహిళలు కాకుండా శ్రమేతర యాజమాన్య మహిళల నియంతృత్వంలో ఆడంబరంగా, వేడుకగా, ఆర్భాటంగా ఎలాంటి పోరాట చైతన్యాల్లేకుండా, శ్రామిక మహిళలను నిమిత్తమాత్రులుగా చేసి జరపడం ఒక విషాదం. ఈ విధానాల వల్ల వాళ్లెదుర్కొంటున్న సామాజిక రాజకీయ ఆర్థిక సమస్యలకు సంబంధించిన పోరాట స్ఫూర్తిని దెబ్బతీయడం, చర్చలేకుండా చేయడం జరుగుతుంది. శ్రామిక మహిళల నిరక్షరాస్యత వల్ల వెట్టి బానిసత్వంవల్ల, నిత్యజీవితంలో తల తిప్పుకోలేని కాలు మల్చుకోలేని శ్రమల్లో మగ్గిపోవడం వల్ల తమ ప్రపంచ వారసత్వాలు తెలిసే విద్యా అవకాశాల లేమి మీద యాజమాన్య కులాల మహిళలే మార్చి 8 మహిళా దినోత్సవాల్ని తమవిగా చూపిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు శ్రామిక మహిళలు మార్జినలైజ్ అయిపోయి ప్రేక్షకులుగా ఉన్నారు. మన దేశంలో సామాజిక ఉత్పత్తి శ్రమలు జీవన విధానమైన మహిళలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ కులాలుగా ఉంటే... సామాజిక ఉత్పత్తి శ్రమలకు దూరంగా ఉత్పత్తి శ్రమల్లో లేని మహిళలు ఆధిపత్య కులాలుగా ఉన్నారు. శ్రామిక కులాల్లో ముఖ్యంగా ఎస్సీ, ఆదివాసీ మహిళలు కూలీలుగా, రోడ్లూడిసే మున్సిపల్ వర్కర్లుగా, కక్కోసులు కడిగే సఫాయి కర్మచారీలుగా, ఇండ్లల్ల పనిమనుషులుగా, వ్యవసాయ కూలీలుగా, అడ్డా కూలీలుగా, రోడ్లు వేసే కూలీలుగా, భవన నిర్మాణరంగంలో లేబర్లుగా, మట్టిపనోల్లుగా, ఉపాధి పనుల్లో మట్టితట్టలు మోసేవాళ్లుగా ఎలాంటి ఆర్థిక విలువల్లేని గౌరవంలేని శ్రమల్లో హీనరూపాలుగా చూడబడుతూ మార్జినలైజ్ చేయబడినారు. ఇదంతా వ్యవస్థీకృతంగా జరుగుతున్న కుల జెండర్ అన్యాయాలే. భారతదేశంలో మహిళా సమస్యలంటే, మహిళా అభివృద్ధి అంటే యాజమాన్యకుల మహిళల సమస్యలను, వారి అభివృద్ధిని ప్రాతిపదికలుగా తీసుకోవడం జరుగుతుంది. ఇట్లా ఆధిపత్య కుల మహిళలనే ప్రాతిపదికలుగా తీసుకోవడంవల్ల శ్రమ కులాల మహిళల అస్పృశ్యత, వెట్టి, బాల్య వివాహాలు, జోగిని, బసివి, నిరక్షరాస్యత, నిరుద్యోగం, గృహహింసను మించిన సామాజిక హింస, శ్రమదోపిడి, దొర, దొర్సాని పెత్తనాలు, మగ పెత్తనాలు, కనీస వేతనాలు, హత్యాచారాలు సామాజిక, రాజకీయ ఆర్థిక ఎజెండాలో లేకుండా, చర్చల్లోకి రాకుండా అభివృద్ధికి దూరంగా నష్టపోతున్నారు. బడ్జెట్ కేటాయింపులు కూడా యాజమాన్యకుల మహిళలను ప్రాతిపదికగా చేసి రూపొందించడం జరుగుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లులో కోటాలో కోటా ఉండాలనే చర్చ డిమాండ్ ఉన్నట్లు, మహిళా బడ్జెట్ కూడా కోటాలో కోటా కేటాయింపులు రూపొందాలనే డిమాండ్‌ను అమలుపర్చాల్సిన అవసరముంది. ఈసారి 'అమృత్‌కాల్' బడ్జెట్‌లో కూడా మహిళలకు ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు జరగలేదంటే... మహిళల అభివృద్ధిపట్ల ప్రభుత్వాలకు ఎంత నిర్లక్ష్యం ఉందో అర్థం చేసుకోవాలి. జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక ఫోరమ్ రిపోర్టులు, ఎన్జీవో అధ్యయన సంస్థల రిపోర్టులు 'ఎస్సీ, ఎస్టీ మహిళలు విద్య, ఉద్యోగాలు పొందడంలో తీవ్ర వివక్షలు ఎదుర్కొంటున్నారు. సమాజంలోని ఇతర సమూహాలకంటే అత్యంత తక్కువ ఆదాయం పొందుతున్నారు. ఈ మహిళలు పొందే ఆదాయం రూ.15,578 అయితే ఇదే కులం మగవాళ్లు రూ.19,799 ఆదాయం పొందుతున్నారు. ప్రభుత్వమే నడిపే స్వయం ఉపాధి పథకాల్లో కూడా వేతన వ్యత్యాసం మగవారికి రూ.15,996 అయితే ఈ మహిళలకు రూ.6,620'. ఎస్సీ, ఎస్టీ మహిళలకు చేతిలో భూమి, పరిశ్రమలు లేవు. చదువుల్లేవు. చదివిన మహిళలకు ఉద్యోగాల్లేవు, ఆర్థిక ఆలంబనలు లేవు. వీరికి ఉద్యోగ భద్రత, జీవిక రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినయి. ఆదివాసీ, దళితేతర మహిళలకు ఉద్యోగ, ఉపాధి వ్యాపార రంగాలను ఎంచుకొనే అవకాశాలు అందివచ్చినట్లు వీరికి అందిరావు. పనిగ్యారెంటీ లేని, సమాన వేతనాల్లేని, కనీస వేతనాల్లేని అసంఘటిత రంగాల్లో పనిచేసే శ్రామిక శక్తి, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలు. 19వ శతాబ్దిలో న్యూయార్క్ మహిళా శ్రామికుల (1857), చికాగోలో కార్మిక రక్తం (1886) చిందించి ఎనిమిది గంటల పనిదినాల్ని, కార్మికుల హక్కుల్ని సాధించినా... నేడు గ్రామీణ కూలీ మహిళలకే కాదు పట్టణాల్లో కార్పొరేట్ రంగంలో కూడా నిర్దిష్ట పనిదినాలు లేని పరిస్థితి. భారత రాజ్యాంగంలో మహిళలకు రక్షణ చట్టాలున్నాయి కానీ అవి యాజమాన్య కులాల మహిళా రక్షణ విషయంలో కనబరచినంత తీవ్ర స్పందనలు ఎస్సీ, ఎస్టీ మహిళల రక్షణ విషయంలో కనబడవు. బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, నిర్భయ, దిశ, అశ్లీల వ్యతిరేక చట్టాలు గృహహింస నిరోధక చట్టం వంటి బోలెడు బొచ్చెడు చట్టాలున్నాయి. ఎన్ని చట్టాలున్నా ఎస్సీ, ఎస్టీ మహిళల మీద దాడులు, హింసలు, హత్యలు, అత్యాచారాలు నిత్యకృత్యంగా పెరిగిపోతున్నాయి. శ్రామిక మహిళలకు 'సామాజిక హింస' చాలా పెద్దగీత, గృహహింస చిన్నగీత. కానీ పెద్దగీతను వొదిలేసి చిన్నగీతగా ఉన్న గృహహింసకు చట్టం (2005) వచ్చిందంటే... యాజమాన్యకుల మహిళా సమస్యల ప్రాతిపదికల మూలంగానేనని అర్థమవుతుంది. గృహహింసలకాడనే ఆగిపోకుండా శ్రామిక మహిళల మీద ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ మహిళల మీద జరిగే సామాజిక హింసల మీద కూడా చట్టం రావాల్సిన అవసరం బలంగా ఉంది. కానీ ఈ సమస్య మీద ఏ సామాజిక ప్రగతిశీలురు మాట్లాడుతలేరు. స్పందించడంలేదు. ఈ మహిళల మీద జరిగే క్రూరాతిక్రూర హింసల్ని, వివక్షల్ని నివారించాల్సి, నిర్మూలించాల్సిన బాధ్యత ప్రజాస్వామిక శక్తులపై ఉందనేది ఈ మార్చి '8'న తప్పక మాట్లాడుకోవాల్సి ఉంది.

# మహిళల స్వేచ్ఛ సంకెళ్లు వీడేనా..?

**ఆర్థిక సాంస్కృతిక రంగాలలో వాళ్ళు**

**అసమానతలోంచి, వివక్షతలోంచి ఇంకా రాలేక పోతున్నారు**

**అర్ధరాత్రి కాదు కదా పట్ట పగలు కూడా వంటరిగా తిరలేని దుస్థితి**

**ఎన్ని భరోసా కేంద్రాలొచ్చినా మహిళల భద్రత కరువై పోతూనే వుంది**

**...అసమానతలు పోవాలంటే పురుషుల ఆలోచనలు మారాలి**

మంచిర్యాల టౌన్, మార్చి 07, ప్రజాపాలన : ఆడవాళ్ళను సరుకుగా ఏ మార్చి వేస్తున్నా ఆధునిక వ్యవస్థ వారి అస్తిత్వానే ప్రశ్నార్ధకం చేస్తున్నది. సమాజంలో సగ భాగంగా వున్న మహిళలు స్వేచ్ఛను, సమానతను పొందకుండా సమాజం ముందుకు పోలేదు. రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక రంగాలలో వాళ్ళు సమానంగా వచ్చిన నాడే సామాజిక ప్రగతి సాధ్యం. అందుకు సంఘటిత పోరాటమే మార్గం. " ఆమె నిర్మిస్తూనే ఉంది... దశాబ్దాలుగాదక్కని తన అస్తిత్వానికై ఓ స్థూపాన్ని నిలబెట్టాలని నిరంతర శ్రామికై, అలుపెరుగని చెమట నీటితో, ఆత్మ విశ్వాసపు ఇటుకలను తడుపుతూనే ఉంది. అగ్గి పుల్లగా మారి, ఆత్మార్పణ చేసిన ప్రతిసారీ, వేవేల నిప్పు కణికల్ని రాజేసి ఆరని జ్యోతియై వెలుగుతూనే ఉంది. మూల్యమాశించని శాశ్వత కార్మికై, తరతరాల మానవ మనుగడకు, అవిశ్రాంత యోధురాలవుతూనే ఉంది....!" అంటూ పెనుగొండ సరసిజ శాశ్వత కార్మికురాలైన స్త్రీ చిత్రాన్ని ఆవిష్కరించారు.

**మహిళల పై వివక్షత**

ఎంత ఆవేదనను, గుండెల్లో దాచుకున్న బాధలను స్త్రీలు యోధులుగా ఎలా ఎదుర్కొంటున్నదీ అక్షరీకరించారు. నిజమే కదా! దశాబ్దాలుగా మహిళా దినోత్సవాలు నిర్వహిస్తూ, స్త్రీల అసమానతలు, వివక్షలతు వారిపై జరిగే హింసల గురించి చర్చిస్తున్న అడుగులు ముందుకు పడటం లేవు. సామాజిక కార్యక్రమాలలోకి, ఉత్పత్తి రంగంలోకి, రాజకీయాలలోకి మహిళలు వస్తూనే వున్నారు. చదువులు, ఉద్యోగాల్లోకి వచ్చారు. అభివృద్ధి క్రమంలోకి వచ్చారు. కానీ అసమానతలోంచి, వివక్షతలోంచి ఇంకా రాలేక పోతున్నారు. ఆడవాళ్ళను సరుకుగా ఏమార్చి వేస్తున్నా ఆధునిక వ్యవస్థ నారి అస్తిత్వానే ప్రశ్నార్థకం చేస్తున్నది.

**మహిళల సమానత్వం**

ఆకాశంలో సగం... అవనిలో సగం వున్న మహిళలు సంఘటితం ఎందుకు కావటం లేదు. అడుగడుగునా అడ్డంకులే... అవరోదాలే... అవమానాలే... అవహేళనలే కొద్దిగా పైకి ఎదుగుతున్న మహిళ మీద నిరాధార ఆరోపణలు అసత్య ప్రచారాలు శల్య వరీక్షలు శీల నిరూపణలు..సమాజంలో సగ భాగంగా వున్న మహిళలు స్వేచ్చను,హొసమానతను పొందకుండా సమాజం ముందుకు పోలేదు. రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక రంగాలలో వాళ్ళు సమానంగా వచ్చిన నాడే సామాజిక ప్రగతి సాధ్యం. అందుకు సంఘటిత పోరాటమే మార్గం.

**ఆత్మ గౌరవంతో ప్రతి మహిళా నిలబడాలి**

మానవాళి పురోగతిని వెక్కిరిస్తూనే ఎంత అనాగరిక వ్యవస్థలో మనం బ్రతుకుతున్నామో తెలియజేస్తూనే వున్నాయి. నిజానికి అత్యాచారాల కానీ భారతావని కోసం ప్రతి మహిళా కలలు కంటూనే ఉంది. శరీరం మీద జరిగే లైంగిక దాడుల కన్నా మనసుల మీద జరిగే లైంగిక దాడిని ప్రతి మహిళా రోజూ అనుభవిస్తూనే వుంది. మౌలిక సదుపాయాలు లేని పని ప్రదేశాలను ఎన్నో మహిళ ఆత్మ గౌరవ భంగం చేస్తూనే ఉన్నాయి. ఈ తరం జాగ్రత్త పడితే చాలా ఆత్మ గౌరవంతో, ప్రశాంత జీవనంతో మహిళ బతికే సమాజం ఏర్పడుతుంది.

**మహిళ ఆర్థిక స్వేచ్ఛ ఏది..?**

ఎంత సంపాదించినా చేతుల్లో ఏటీఎం కార్డులున్నా పిన్ నంబర్లు మాత్రం మగవాడి దగ్గరే వుంచుకుంటున్నారు. ఎనీ టైం మనీ యంత్రాలుగానే ఉద్యోగిని పరిగణిస్తున్న కుంటుంబాలు ఎన్నో ఉన్నాయి. ఆర్థిక స్వేచ్ఛ లేకపోవటం- అర్థరాత్రి కాదు కదా పట్ట పగలు కూడా వంటరిగా తిరలేని దుస్థితిలో మహిళ వుండటం... అర్నేళ్ళ పిల్ల నుంచి 90 ఏండ్ల ముసలి వరకు అత్యాచారాల్ని రోజూ పేపర్లలో చూస్తుండటం ఎంత అవమానకరం. నిర్భయ నుంచి దిశ వరకు అంటూ లెక్కిస్తే వేల మంది మహిళలు అశువులు బాశారు. ఎన్ని భరోసా కేంద్రాలొచ్చినా మహిళలకు భద్రత కరువై పోతూనే వుంది. ఇంకా పరువు హత్యలు జరుగుతూనే వున్నాయి. మానవాళి పురోగతిని వెక్కిరిస్తూనే ఎంత అనాగరిక వ్యవస్థలో మనం బ్రతుకుతున్నామో తెలియజేస్తూనే వున్నాయి. కరోనా కాలంలో మానవాళిని బ్రతికించింది ప్రతి ఇంటకి డాక్టర్లయై కాపాడింది. అన్నం పెట్టి కుటుంబాల్ని బ్రతికించుకుంది. ధైర్యం నూరిపోసి పరిస్థితుల్ని తట్టుకుని నిలబడింది. నిజానికి స్త్రీలే ఒకే జన్మలో రెండు జీవితాల్ని (పురుడు మరో జన్మంటారు) ధైర్యంగా ఎదుర్కొనే జాతి మహిళకే ఆర్థిక స్వేచ్ఛ లేక పోవటం మహిళలకు అడ్డంకులు... పాలనలో సమభాగస్వామ్యం పంచుకుంటేనే మహిళల సమస్యలకు చట్ట బద్ధత వస్తుంది.

**మహిళలలో మార్పు అనివార్యం ప్రపంచం మారుతోంది**

నేటి మహిళలు ఇటు ఆర్థికవాదంతోనూ, అటు సాంప్రదాయ భారంతోనూ కొట్టు మిట్టాడుతున్నారు. ఆదర్శవంతమైన మహిళ లను చిత్రీకరించిన సమాజం, వారిని త్యాగనిరతులుగా, స్వలాభాపేక్ష లేని వ్యక్తులుగా చూపి సంతోషపడింది కాని దానికి మూల్యం ఆడవారు మాత్రమే చెల్లించవలసి వస్తోంది. తల్లి, కూతురు, కోడలి, అత్తగారి పాత్రలను పోషిస్తూ, ఈ ఆదర్శమూర్తుల కిరిటపు భారాన్ని మోస్తూ, తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడానికి మహిళలు చేసే ప్రయాణమేమి చిన్నది కాదు. ప్రపంచం మారుతోంది. సంస్కరణల సంఖ్య పెరుగుతోంది. అలానే ఆడవారి పట్ల హింస రూపాంతరం చెందుతోంది కాని తగ్గడం లేదు. ఉద్యోగావకాశాలు, పిల్లల పెంపకంలో ఇది స్పష్టమవుతూనే ఉంది. ఇక ఆర్థిక, మేధోపరమైన, లైంగిక వ్యవహారాల్లో ఎదురయ్యే చిన్న చూపు, మోసం, అవమానం ఇంకా సిగ్గుపడే స్థాయిలోనే ఉన్నాయి. కాని ఈ ఒత్తిడులకు తలవంచకుండా ఆడవారు పట్టుదలగా పోరాడుతూనే ఉన్నారు. తమ జీవితంపై నియంత్రణ సాధించే ప్రయత్నాలు గత మూడు తరాలుగా సాగుతూనే ఉన్నాయి. అయితే నేటి ఆధునిక సమాజం, మహిళలను గురించి రెండు నాల్కలతో సంభాషిస్తుంది. పిల్లలు పెంచడంలో తల్లుల బాధ్యత ఎక్కువ అని వాదించే సమాజం, వారు ఉద్యోగానికి తిలోదకాలు ఇచ్చి ఇంటికి పరిమితమైతే, ఆర్థికంగా ఆధారపడి ఉన్నారని ఎద్దేవా చేస్తుంది. ఇటువంటి ద్వంద్వ వైఖరి ఉన్న సమాజంలో స్త్రీలు కూడా ద్వంద్వ (ఆంతరంగిక, బాహ్య) వ్యక్తిత్వాలతో ప్రవర్తించవలసిన అగత్యం ఏర్పడుతోంది. దీనికి విద్యావ్యవస్థలో మార్పులు రావాలి. అంతేగాక, చిన్నప్పటి నుండి తలిదండ్రుల మధ్య లింగ సమానత్వాన్ని గమనిస్తూ పెరిగిన పిల్లలు, సమాజంలో వేగవంతమైన మార్పును తీసుకురాగలరు. సహజత్వానికి, సమానతకు సరైన స్థానమిచ్చినప్పుడే లింగ వివక్ష, లింగపరమైన పాత్రల ఒత్తిడిని నిర్మూలించగలుగుతాం.




**మహిళ చట్టాలు ఎన్ని ఉన్న రక్షణ లేదు**

ప్రస్తుత మహిళల పరిస్థితి ఆధునిక మహిళ సాధికారత వైపు వెళుతున్నప్పటికీ స్త్రీలు వివక్షత, హింస ఎదుర్కొంటోనే వున్నారు. వారికి అందించే విద్య కూడా అరకొరగా ఉంది. గ్రామీణ బాలికలకు చదువు పూర్తిగా పొందలేకపోతున్నారు. అర్బన్ ఏరియాలో సెక్సువల్ హెరాష్‌మెంట్ పెరిగింది. ఉద్యోగ ప్రదేశాల్లోనూ ఇది ఉంది. సైబర్ క్రైమ్ విషయంలో మహిళలు ఎక్కువగా గురౌతున్నారు.

**మహిళల రిజర్వేషన్**

మహిళలకు 33శాతం రిజర్వేషన్ అన్నారు గాని ఏదీ జరగలేదు. రాజకీయాలు మహిళల్ని వారి పరిస్థితుల్ని ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేవు. ప్రయివేటులోనూ ఉద్యోగాలు లేవు. ఆర్థిక పరిస్థితుల ప్రభావం మహిళలపై తీవ్రంగా ఉన్నాయి. మహిళలల్లో మూఢ విశ్వాసాలు, ఎక్కువ వీరిని చైతన్య వంతం చేసే ప్రయత్నం ప్రభుత్వాలు చేయాలి. అసమానతలు పోవాలంటే పురుషుల ఆలోచనలు మారాలి.

**ప్రస్తుతం మహిళల పరిస్థితి ఎలా ఉంది?**

ప్రస్తుతం మహిళల పరిస్థితి అన్ని రంగాల్లో మెరుగ్గా ఉన్నా, మనం అనుకున్నంత ఆశాజనకంగా లేదనిపిస్తుంది. అందుకే వారికి అన్ని రంగాల్లో సముచితమైన స్థానాలను కల్పించి గౌరవిస్తేనే అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. దానికోసం సరైన కార్యచరణకు ఉపక్రమించాలి.

**ఆధునిక కాలంలో మహిళలు ఎదుర్కుంటున్న సవాళ్లు**

నేటి ఆధునిక కాలంలో మహిళలు ఎదుర్కుంటున్న సవాళ్లు అనేకం వాటిని ఏకరువు పెట్టడం అసాధ్యం. మచ్చుకు కొన్ని నిరక్షరాస్యత. నిరుద్యోగం, గృహ హింస, ఆర్థిక స్వేచ్ఛ లేకపోవడం, సామాజిక వివక్షత, లింగ వివక్షత, వరకట్నం, సరైన ప్రోత్సాహం లేకపోవడం, మూఢనమ్మకాలు, మద్యపాన నిషేధం మొదలైనవి వారి అభివృద్ధికి ఆటంకాలు. నేటి రాజకీయ ఆర్థిక పరిస్థితులు, ఆలోచనలు ఛాందాసంగా మారిన సందర్భాన్ని ఎలా ఎదుర్కోవాలి? అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను జారవిడవకుండ అందిపుచ్చుకొని తమకున్న సృజనతో వాటిని వినియోగించుకుంటూ ముందుకెళ్ళాలి. ఎదురయ్యే సమస్యలన్నిటికి ధైర్యంగా ఎదురొడ్డి నిలవాలి.

**అసమానతలు అంతరించాలంటే ఏం చేయాలి?**

అసమానతలు మనకు మనమే సృష్టించుకున్నవే కాబట్టి మనం మనింటినుండే వాటిని సరి దిద్దుకొని అధిగమించాలి. ఆడమగ తేడాలేకుండా మన పిల్లలను పెంచి పెద్ద చేయాలి. మన తోటి మహిళలను తక్కువ చూపు చూడకుండ అన్ని విధాల వెన్ను తట్టి ప్రోత్సహించాలి. అందరికి అక్షరాస్యత నేర్పాలి.

**నేటి తరానికి సలహా**

ముఖ్యంగా నేటి తరం మహిళలు, ఆడపిల్లలు చదువులో ముందుకు రాణించాలి, వివిధ రంగాల్లో ప్రవేశించి మెళుకువలు తెల్సుకోవాలి, వరకట్నానికి దూరంగా ఉండాలి, అవినీతిని ప్రశ్నించాలి, అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి, స్వయం ఉపాధి సాధించాలి, నిరక్షరాస్యతను రూపు మాపి అందరికి ఆదర్శంగా ఉంటూ చెడుకు దూరంగా మంచికి దగ్గరవుతూ నలుగురి ముందు తలెత్తుకొని తిరిగేలా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలి

**ప్రస్తుత మహిళల పరిస్థితి ఎలా ఉంది?**

మహిళలందరూ ఒకటి కాదని బలంగా చెప్తూ ఉంటారు ఎప్పుడూ స్త్రీలందరినీ ఒకే గాటిన కట్టి అందరూ బాధితులే అనే స్టేట్‌మెంట్ చాలా ప్రమాదకరమైంది. ముఖ్యంగా దళిత బహుజన మైనారిటీ స్త్రీలకు వర్గం, కులం, మతం, ప్రాంతం స్త్రీల విషయంలో తక్కువ నష్టాన్నేను ఇవ్వలేదు. అందుకే మహిళల స్వేచ్ఛ, అభివృద్ధి, సాధికరత, గెలుపు, కష్ట నష్టాలు వారి కుల, మత వర్గ, ప్రాంత, పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని నమ్ముతాను. దళిత క్రైస్తవ స్త్రీలు సామాజికంగా పడుతున్న వివక్ష. మహిళలు సాంస్కృతికంగా, సామాజికంగా ఎదుర్కొంటున్న వ్యతిరేకతలు, గృహహింసను అనుభవిస్తున్న ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న స్త్రీల సమస్యలన్నీ ఒక్కటి కావు. ఇవన్నీ భిన్న అస్తిత్వాలకు భిన్న నేపథ్యాలకు సంబంధించినవి. వీటన్నిటినీ ఆయా దృష్టి కోణాల నుంచి చూడాల్సిన అవసరం ఉంది.

**మహిళల పై లైంగిక దాడులు అరికట్టాలి**

లైంగిక దాడుల్ను చూస్తే భారతదేశం స్త్రీలకు మహా ప్రమాదకరమైన దేశమని చెప్పుకుంటూ ఉంటారు. ఇక్కడ లైంగిక దాడి బాధితురాలికు న్యాయం దక్కడం, ప్రచారం దక్కడం చూస్తూనే ఉంటాం, మరో పక్క అత్యాచారం ఎవరికి జరిగినా ఒకటే అనే అబద్ధపు ఆలోచనను ప్రజలపై రుద్దడం కూడా చూస్తుంటాం. దళిత, మైనారిటీ మహిళలు లైంగిక దాడులకు, దోపిడీలకు, బెదిరింపులకు గురైనప్పుడు ఎంత మందికి కనీస న్యాయం, మర్యాదలు, దక్కుతున్నాయన్న ప్రశ్నలు మనలో మొదలవ్వనంత కాలం వాళ్ళ కన్నీళ్ళను పక్కకు నెట్టి వాళ్ళ శవాలు కాళ్ళకింద నలుగుతున్నాయని స్పృహ లేకుండా మహిలాభివృద్ధి అంటూ ఒక వర్గాన్ని అభినందిస్తూ వుంటాం. ఆర్థిక, రాజకీయ మార్పులు కేవలం ప్రజలతోనే వచ్చేది కాదు ముందు దళిత బహుజనులు, మైనారిటీలు ఏకం కావాలి. ఇక్కడున్న కుల, మత విద్వేషాలు, పితృస్వామ్యం, నశించి సమానత్వాన్ని జయించిన రోజు సగానికి పైన సమస్య తీరినట్టే. మహిళలు, ఆడపిల్లలు బాగా చదవాలి, రాయాలి. మాట్లాడాలి. ఉద్యోగాలు, కుటుంబాలు, ఆరోగ్యాలు, అధికారాలతో పాటు వారి అస్తిత్వాన్ని నిరంతరం బతికించుకోవాలి. వారిని వారు ముందు నమ్మాలి. గౌరవించుకోవాలి.

## మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం.. : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం.. మరిన్ని సీఐఐ సదస్సులు నిర్వహిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. బేగంపేటలో ఏర్పాటు చేసిన సీఐఐ తెలంగాణ వార్షిక సమావేశానికి మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. లైఫ్ సైన్సెస్ రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. 2013తో పోలిస్తే రాష్ట్రంలో పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. 2030 నాటికి 250 బిలియన్ డాలర్లు సాధించాలనే లక్ష్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరానికి ఎన్నో అనుకూలతలు, బలాలు ఉన్నాయి. 9 బిలియన్ టీకాలు హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తయ్యే టీకాల్లో 50 శాతం హైదరాబాద్‌లోనే తయారు అవుతున్నాయని తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద స్టెంట్ తయారీ కేంద్రం మన డివైజెస్ పార్కులోనే ఉందన్నారు. తెలంగాణలో అతి పెద్ద మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేశాం. దేశానికే హైదరాబాద్ మొబిలిటీ కేంద్రంగా మారుతుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

హైదరాబాద్ అత్యుత్తమ వేదిక..

ఫార్మా పరిశ్రమలకు ఒకే చోట అత్యుత్తమ వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సుల్తాన్‌పూర్ వద్ద అతిపెద్ద మెడికల్ డివైజెస్ పార్కు ఏర్పాటు చేశామని తెలిపారు. లైఫ్ సైన్సెస్‌తో పాటు టెక్నాలజీ రంగానికి హైదరాబాద్ అత్యుత్తమ వేదికగా మారిందన్నారు. ప్రయివేటు రంగంలో ఉపగ్రహాల తయారీ మొట్టమొదటగా హైదరాబాద్‌లోనే జరిగింది. ప్రయివేటుగా రాకెట్ లాంచింగ్ చేసిన స్కైరూట్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. డ్రోన్ల ద్వారా ఔషధాలు సరఫరా చేసే వినూత్న కార్యక్రమం చేపట్టామని కేటీఆర్ చెప్పారు.

హైదరాబాద్‌లో ప్రపంచ ప్రసిద్ధ సంస్థలు..

ప్రపంచ ప్రసిద్ధ సంస్థలు హైదరాబాద్‌లో తమ కేంద్రాలను ఏర్పాటు చేశాయని కేటీఆర్ గుర్తు చేశారు. అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, అడోబ్ వంటి సంస్థలు హైదరాబాద్‌లో అతి పెద్ద ప్రాంగణాలు ఏర్పాటు చేసుకున్నాయని వివరించారు. విభిన్న కంపెనీలు మాత్రమే కాదు.. విభిన్నమైన ఆచారాలు, ఆహారం కూడా హైదరాబాద్‌లో కనిపిస్తాయన్నారు.

ఎలక్ట్రిక్ వాహన రంగంలో విప్లవాత్మక మార్పులు..

ఎలక్ట్రిక్ వాహన రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని కేటీఆర్ తెలిపారు. ముందుచూపుతో ఈవీ, బ్యాటరీల తయారీ రంగంలో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. తెలంగాణ పత్తికి దేశంలో మంచి డిమాండ్ ఏర్పడిందన్నారు. టెక్స్‌టైల్ రంగంలోనూ పెట్టుబడులకు విస్తృత పరిధి ఉందన్నారు. భారీ స్థాయిలో కాకతీయ టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్ సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. ఫాక్స్‌కాన్ సంస్థకు 200 ఎకరాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు.

# మహిళామణులను ఘనంగా సన్మానించిన స్నేహ గ్రూప్...










(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న ప్రతీ ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్ రెడ్డి ని స్నేహ సంస్థల తరపున ఘనంగా సన్మానించారు. అనంతరం ఇన్నర్ వీల్ సంస్థ వారు డాక్టర్ కటికల శివ భాగ్యారావు ను, స్నేహ సంస్థల హెచ్ ఆర్ పద్మా శర్మ తో పాటు అవార్డు అందుకున్న వారందరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వి




ఎల్ సి సి, కైరా తదితర సంస్థలు పాల్గొని అవార్డులు అందుకున్న మహిళలను తమ సంస్థ తరపున సన్మానించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా ఎస్డీఈ, బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎస్ డి ఈ మరియు, స్నేహ సంస్థల హెచ్ఆర్ ఎమ్. పద్మా శర్మ వ్యవహరించగా, ఈ కార్యక్రమంలో స్నేహ సంస్థల ఉద్యోగిని లు, పలు రాష్ట్రాల నుండి మహిళలు, కల్చరల్ యాక్టివిస్ట్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మహిళా పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించిన ఎస్ ఆర్ నగర్ సి ఐ సైదులు...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): శాంతి భద్రతల విషయంలో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ప్రజలతో ఎప్పుడు మమేకం అయ్యే సంజీవరెడ్డినగర్ సి ఐ సైదులు ఈసారి ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ లోని 21 మంది మహిళా పోలీసులను, మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి వారికి పట్టుచీరలు అందజేశారు. ఈ సందర్భంగా సి ఐ సైదులు మాట్లాడుతూ ఎస్ ఆర్ నగర్ లో శాంతి భద్రతలు ప్రశాంతంగా ఉండడంలో స్టేషన్ లోని మహిళా సిబ్బంది పాత్ర కీలకం అని అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా వారిని గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. నేడు మహిళలు సైతం పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందంజ వేస్తున్నారన్నారు. పోలీస్ శాఖలో కూడా మహిళలు పురుషులతో సమానంగా కీలక భాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరిని మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించుకోవడం సంతోషకరం అన్నారు సన్మానం పొందిన వారిలో సబ్ ఇన్స్పెక్టర్ స్వప్న తో పాటు నిర్మలాదేవి, సైనాజ్ భాను, అశ్విని, ధరణి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో సబ్ ఇన్స్పెక్టర్ లు, కానిస్టేబుళ్ళతో పాటు అందరు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే...

మహబూబ్ నగర్, మార్చి 7,:రాజకీయ ఆధిపత్యం కోసం బిఆర్ఎస్ ఎంపీ, ఎమ్మెల్యేల మధ్య తలెత్తిన వివాదం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు నాగర్ కర్నూల్ ఎంపీ రాములుకు హెచ్చరికలు చేయడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎమ్మెల్యే వ్యాఖ్యలకు ఎంపీ కూడా ఘాటుగా ప్రతి స్పందించారు. ఇద్దరి సెల్‌ఫోన్ సంభాషణ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. నాగర్‌కర్నూల్ జడ్పీ ఛైర్మన్ ఎన్నిక ఇటీవల జరిగింది. ఈ పదవి ఆశించిన ఎంపీ కుమారుడు, కల్వకుర్తి జడ్పీటీసీ సభ్యుడు భరత్‌ప్రసాద్‌కు చివరి వరకు ప్రయత్నాలు చేసిన అది దక్కలేదు. తన కుమారుడికి పదవి దక్కకపోవడానికి ఎమ్మెల్యే బాలరజా? కారణమని ఎంపీ రాములు అనుమానించారు. ఈ నేపథ్యంలో రాములు, బాలరాజు మధ్య విభేదాలు మొదలయ్యాయి. వచ్చే ఎన్నికలు లక్ష్యంగా భరత్‌ప్రసాద్ అచ్చంపేట కేంద్రంగా కార్యకర్తల సమీకరణ చేపడుతున్నారు. నియోజక వర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు చెబుతూ బస్టాండ్ ప్రాంతంలో ఎంపీ రాములు, భరత్‌ప్రసాద్‌ల చిత్రాలతో ఏర్పాటు చేసిన భారీ కటౌట్‌ను కొందరు చించేశారు. దీంతో రాజకీయ వేడి రాజుకుంది. బాలరాజు అనుచరులే ఫ్లెక్సీలు చించేశారని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 3న రాములు, బాలరాజుల మధ్య సెల్‌ఫోన్ సంభాషణ సాగింది. అచ్చంపేటలో ఎంపీ ఫ్లెక్సీలు కాకుండా జడ్పీటీసీ సభ్యుడి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి వీల్లేదని, ఇష్టం వచ్చినట్లు చేస్తే మర్యాద ఉండదని, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా తనకున్న అధికారాలను ఉపయోగించాల్సి వస్తుందని బాలరాజు ఎంపీని హెచ్చరించారు. బాలరాజు వార్నింగ్ ఇవ్వడంతో నీ బెదిరింపులు నా వద్ద పనికిరావంటూ ఎంపీ కూడా అంతే స్థాయిలో బదులిచ్చారు. దీంతో ఎమ్మెల్యే గువ్వల ఘాటుగా స్పందించారు. తన సంభాషణ రికార్డు చేసుకుని ఎవరికైనా చెప్పుకోవాలని సూచించాచరు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సమయం ఉందని, ఎంపీ కుమారుడు ఇప్పటి నుంచే ఫ్లెక్సీలను ఎందుకు ఏర్పాటు చేస్తున్నాడని బాలరాజు నిలదీశారు. ఎంపీ వైఖరిపై అనుమానంతో ఉన్న బాలరాజు తనను రాజకీయంగా ఇబ్బంది పెట్టడానికే ఎంపీ ప్రయత్నాలు చేస్తున్నారని భావిస్తున్నారు. ఈ వ్యవహారంపై బాలరాజు స్పందించలేదు. మరోవైపు ఎంపీ రాములు స్పందించారు. తనను బెదిరిస్తూ బాలరాజు చేసిన ఫోన్ సంభాషణ, జిల్లాలో ఎమ్మెల్యే వైఖరిని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

## మట్టి విగ్రహాలపేరుతో ఆగని దోపిడీ

హైదరాబాద్, మార్చి 7, :వినాయక నవరాత్రుల సందర్భంగా నిర్వహించే ఖర్చు గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ కుకూడా తడిసి మోపెడౌతోంది. పండుగను పురస్కరించుకుని బల్దియా నగర ప్రజలకు అందజేసే గణేష్ విగ్రహాల విషయంలో కూడా అధికారులు చేస్తున్న ఖర్చు వాస్తవ విరుద్ధాలుగా ఉంటున్నాయి. ప్రతి యేటా వినాయక చవితి సందర్భంగా.. నగర ప్రజలకు జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఉచిత వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గత యేడాది జీహెచ్‌ఎంసీ లక్షలలో విగ్రహాలు సరఫరా చేయగా.. ఖర్చు మాత్రం కోట్లలో ఉంది. వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. కానీ, ఆ మట్టి విగ్రహాలు ఎక్కడ పంపిణీ చేశారో..? ఎవరికి ఇచ్చారో..? ఎన్ని తయారు చేశారో..? వంటి లెక్కలు మాత్రం ఇచ్చేందుకు అధికారులు ముందుకు రాలేదు. గత సంవత్సరం 2022 వినాయక చవితిని పురస్కరించుకుని జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా విగ్రహాల పంపిణీకి ఖర్చు చేసిన వివరాలను ఇవ్వాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ సమాచార హక్కు చట్టం కింద సమాచారాన్ని కోరింది. జిహెచ్‌ఎంసీ పరిధిలో వినాయక చవితి సందర్భంగా మొత్తం 8 అంగుళాల విగ్రహాలు 2.60 లక్షలు కాగా, అందులో ఒక్క అడుగు విగ్రహాలు రూ. 30 వేలు, 1.5 అడుగుల విగ్రహాలు రూ. 10 వేలు ఉన్నాయి. గత సంవత్సరం జిహెచ్‌ఎంసీ కి గణేష్ విగ్రహాల సరఫరా, డెలివరీ కోసం మొత్తం రూ. 1,54,24,000 ఖర్చు చేయగా.. వినాయక నిమజ్జనానికి ఎంత ఖర్చు చేశారో తెలపాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ప్రశ్నించినా ఖర్చు వివరాలు మాత్రం ఇవ్వలేదని సంస్థ ఫౌండర్ పల్నాటి రాజేంద్ర వివరించారు. అయితే నవరాత్రులకు జరిగిన ఖర్చు మాత్రం పూర్తిగా తమ సెక్షన్ ద్వారా డీల్ చేయబడలేదని బల్దియా చీఫ్ మెడికల్ ఆఫీసర్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారని ఆయన తెలిపారు. వినాయక నిమజ్జన ఖర్చును ప్రజలకు బహిరంగంగా తెలపాలనే డిమాండ్లు వినబడుతున్నాయి. 2022 లో చేసిన ఖర్చు వివరాలను ఇవ్వాలని స్వచ్ఛంద సంస్థ కోరినప్పటికీ అధికారులు పూర్తి వివరాలు ఇవ్వక పోవడం పలు సందేహాలకు తావిస్తోంది. లెక్కలు పారదర్శకంగా ఉంటే వివరాలు ఇవ్వడం లో ఇబ్బందులేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆర్టీఐ కింద కోరిన పూర్తి సమాచారం ఇవ్వకపోవడం తో పలు అనుమానాలకు తావిస్తోందని. నిమజ్జనం ఖర్చు తమ పరిధిలోకి రాదని దాటవేసే ప్రయత్నాలు చేస్తున్నారని వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బల్దియా చేసిన ఖర్చు వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## బాపట్ల పాలిటెక్నిక్ కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి: బాపట్ల పాలిటెక్నిక్ కాలేజీ నందు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ టి.రాజేంద్రప్రసాద్ పాల్గొని ఆయన మాట్లాడుతూ బాలికలందరూ బాగా చదివి కాలేజీ యాజమాన్యం కల్పించే సదుపాయాలని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయునిలుఅమిరిసెట్టి రమాదేవి, (గవర్నమెంట్ బాలికల ఉన్నత పాటశాల,బాపట్ల) వై.సత్యవతి (ఏ వి వి హై స్కూల్ ) శ్రీమతి బి. రాజశ్రీ పాల్గొని వారు మాట్లాడుతూ బాలికలందరూ ఉన్నత చదువులు చదివి సమాజాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులను ఘనంగా శాలువా , పూల దండలు, జ్ఞాపికలు తో సత్కరించారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ఎదుర్కోవాలని, చదువులలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.


**THE MERCANTILE CO-OP URBAN BANK (SECUNDERABAD) LIMITED**

(Estd. 1999- Regd.No. TA 1448)

2nd Floor, 2-2-150, M.G. Road, Secunderabad-500 003, Ph:7661089222, 7661085222

E-mail:info@themercantilebank.com

**NOTICE OF 2ND GENERAL BODY MEETING**

Notice is hereby given that the 2nd General Body Meeting of "THE MERCANTILE CO-OPERATIVE URBAN BANK (SECUNDERABAD) LTD., [Regd. No. 1448] M.G. Road, Secunderabad will be held on Thursday, the 23rd MARCH, 2023 at 3.30 P.M. at the Bank premises to transact the following agenda items:-

**AGENDA**

1. To Confirm the minutes of the General Body Meeting held on 8th September,2022.
2. To Confirm the admission of New Members, issue of Shares and refund of Share Capital from 1st September, 2022 to 28th February,2023.
3. To review the Budget performance for the year 2022-23.
4. To Approve Budget for the Financial Year 2023-2024.
5. To Confirm Bad Debts Written off and Provisions to be made for the current F.Y. 2022-23.
6. To confirm the investments made from 1st April 2022 to 15th March 2023.
7. To confirm the appointment of Statutory Auditors for the Financial Year 2022-23.
8. Any other matter with the permission of the Chairman.

All the members are requested to attend the General Body Meeting.

(BY ORDER OF THE BOARD OF DIRECTORS)

Sd/-

Place : Hyderabad
Date : 6th March, 2023

(A.RAJESWARA RAO)
Chief Executive Officer

# కార్యేషు దాసి.. కరణేశు మంత్రి.. భోజ్యేసు మాత..

## ఇలా సమస్తం నీవే.. ఓ మాతృ మూర్తి

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మీ కిదే మా వందనం!!



"అమ్మను పూజించు.. భార్యను ప్రేమించు.. సోదరిని,కూతురుని దీవించు.. ముఖ్యంగా మహిళలను గౌరవించు" – హ్యాపీ ఉమెన్స్ డే! మహిళా దినోత్సవం గురించి తెలుసుకుందాం.మార్చి 8 ఒక చారిత్రాత్మక ప్రాధాన్యత గల రోజు. పదిగంటల పనిదినాలకోసం, పురుషులతో సమానమైన వేతనాలకోసం పశ్చిమ పెన్సిల్వేనియాలోని ఒక బట్టల మిల్లులో సమ్మె ప్రారంభమైంది. ఇందులో 5000 మంది పాల్గొన్నారు. ఇతర ప్రాంతాలకూ విస్తరించింది. చివరకు 1857 మార్చి 8వ తేదీన ఈ సమ్మె విజయవంతమైంది. అందుకే ఆరోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకో వాలని నిర్ణయించుకు న్నాం. ఇంతటి ప్రాధాన్యతల గల 8వ తేదీ ముంగిట్లో... మార్కెట్ యుగంలో మహిళ స్థితిగతులను పరిశీలిద్దాం. అంతర్జాతీయమహిళాదినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి ఎనిమిదవ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. దేశం, జాతి, భాష, రాజ్యం, సాంస్కృతిక భేదభావాలకు తావు లేకుండా మహిళలందరూ ఒకచోట చేరి ఉత్సవాన్ని ఘనంగా చేసుకుంటారు. చరిత్రను అనుసరించి సాధికారత సాధన దిశగా మహిళలు పోరాటానికి అంకురార్పణ చేశారు. ప్రాచీన గ్రీకు రాజ్యంలో లీసిస్ట్రాటా పేరు గల మహిళ ఫ్రెంచి విప్లవం ద్వారా యుద్ధానికి ముగింపు చెప్పాలని విజ్ఞప్తి చేస్తూ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. పార్శీ మహిళలతో కూడిన సమూహం ఒకటి ఇదే రోజు వెర్సైల్స్‌లో ఒక ఊరేగింపును నిర్వహించింది.యుద్ధం కారణంగా మహిళలపై రోజురోజుకు పెరిగిపోతున్న అత్యాచారాలను నిరోధించాలని డిమాండ్ చేస్తూ వారు ఊరేగింపు జరిపారు. 1909 సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన అమెరికా సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో అమెరికాలో మహిళా దినోత్సవం జరిగింది. 1910 సంవత్సరంలో కొపెన్‌హెగన్‌లో సోషలిస్ట్ ఇంటర్నేషనల్ ద్వారా మహిళా దినోత్సవం ఆవిర్భవించింది. 1911 సంవత్సరంలో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ మరియు స్విట్జర్లాండ్ దేశాల్లో లక్షలాదిగా మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు. మతాధికారం, ప్రభుత్వ ఉద్యోగాల్లో తగు ప్రాధాన్యత, కార్యక్షేత్రంలో వివక్ష నిర్మూలన తదితర డిమాండ్ల సాధనకు మహిళలు ఈ ర్యాలీలో పాలు పంచుకున్నారు. 1913–14 మధ్య కాలంలో జరిగిన మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో శాంతిని స్థాపించాలని కోరుతూ ఫిబ్రవరి మాసాపు చివరి ఆదివారం నాడు రష్యా దేశపు మహిళలు మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఐరోపా అంతటా యుద్ధ వ్యతిరేక ఆందోళన కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి. 1917 సంవత్సరం వరకు జరిగిన ప్రపంచ యుద్ధంలో రష్యాకు చెందిన రెండు లక్షలకు పైగా సైనికులు మరణించారు. ఆహారం మరియు శాంతిని కోరుతూ ఇదే రోజున రష్యా మహిళలు హర్తాళ్ కార్యక్రమం చేపట్టారు. తమ ఉద్యమాలు, పోరాటాలతో రష్యా మహిళలు ఓటు హక్కును సాధించుకున్నారు. మహిళలు సాధించిన విజయాలకు చిహ్నంగా సాధికారతను పొందే క్రమంలో ప్రతి యేటా మార్చి ఎనిమిదవతేదీన విశ్వవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మహిళాసంరక్షణలో భారతీయ చట్టాలుస్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు, వారి హక్కులను పరిరక్షించేందుకు గడచిన దశాబ్ద కాలంగా భారీ సంఖ్యలో చట్టాలు రూపుదిద్దుకున్నాయి. అయితే ఈ చట్టాలు సక్రమంగా అమలుకు నోచుకుని ఉన్నట్లయితే భారత దేశంలో మహిళల పట్ల వివక్ష మరియు అత్యాచారాలు ఈ నరికే ముగిసిపోయి ఉండేవి. కానీ పురుషాధ్యికత విశృంఖలమైన పరిస్థితులు ఈ అద్భుతం ఆవిష్కరణకు అడ్డుపడ్డాయి. అయితే ప్రస్తుతం పూర్తి స్థాయిలో కాకపోయినా కొంత మేరకు ఈ చట్టాలు అమలుకు నోచుకుంటున్నాయి. భారతదేశంలో స్త్రీలను కాచుకోవడంలో చట్టాలను మించినవి మరేవీ కానరావు. భారతీయ సంవిధానంలోని ప్రతి అంశం కూడా మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ రూపుదిద్దుకుంది. ఈ విషయమై మహిళలు సంపూర్ణమైన అవగాహనను కలిగి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. సంవిధానంలోని 14వ అధ్యాయం ద్వారా సమన్యాయం, అధ్యాయం 15 (3) లో జాతి, ధర్మం, లింగం మరియు జన్మస్థానం తదితరాలను అనుసరించి భేదభావం చూపరాదు. అధ్యాయం 16 (1) ని అనుసరించి లోక సేవలో భేధభావం లేకుండా సమానత్వం, అధ్యాయం 19 (1) లో సమాన రూపంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, స్త్రీ మరియు పురుషులను ప్రాణ, దేహపరమైన స్వాధీనం చేసుకోవడంతో వంచించిరాదని అధ్యాయం 21 తెలుపుతుంది. అధ్యాయాలు 23–24 లలో శోషణకు విరుద్ధంగా సమాన రూపంలో అధికార ప్రాప్తి, అధ్యాయాలు 25–28 లలో స్త్రీపురుషులిరువురికి సమాన రూపంలో ధార్మిక స్వతంత్రత ప్రాప్తి, అధ్యాయాలు 29–30 ల ద్వారా విద్య మరియు సాంస్కృతిక అధికారం సంప్రాప్తించింది. అధ్యాయం 32లో సంవిధానపు సేవలపై అధికారం, అధ్యాయం 39 (ఘ) ను అనుసరించి స్త్రీలు పురుషులు చేసే సమానమైన పనికి సమవేతనాన్ని పొందే హక్కు, అధ్యాయం 40లో పంచాయతీ రాజ్ వ్యవస్థ 73 మరియు 74 అధికరణాలను అనుసరించి ఆరక్షణ యొక్క వ్యవస్థ, అధ్యాయం 41 ద్వారా పని లేమి, వృద్ధాప్యం, అనారోగ్యం తదితర అసహాయ స్థితిలో సహాయాన్ని పొందే అధికారం, అధ్యాయం 42లో మహిళా శిశు సంక్షేమ ప్రాప్తి, అధ్యాయం 33 (క) లో పొందుపరిచిన 84వ అధికరణ ద్వారా లోక్‌సభలో మహిళలకు తగు ప్రాధాన్యత, అధ్యాయం 332 (క) లోని 84వ అధికరణాన్ని అనుసరించి రాష్ట్రాల్లోని శాసనసభల్లో మహిళలకు తగు ప్రాధాన్యత సంప్రాప్తించాయి.చట్టం ఇలా అంటోంది– కార్యక్షేత్రంలో స్త్రీపురుషులకు సమానమైన వేతనాన్ని ఇవ్వాలి. మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు మరియు స్నానాల గదులు ఏర్పాటు చేయాలి. ఏ మహిళను కూడా దాస్యభావంతో చూడరాదు. బలాత్కారం నుంచి బయటపడేందుకు అవసరమైతే సదరు పురుషుని హత్య చేసే అధికారం మహిళకు ఉంది. వివాహితురాలైన హిందూ మహిళకు తన ధనంపై సర్వాధికారాలు ఉంటాయి. తన ధనాన్ని ఏ విధంగానైనా ఖర్చు పెట్టుకునే అధికారం ఆమెకు ఉంటుంది. వరకట్నం తీసుకోవడం లేదా ఇవ్వడం చట్టవిరుద్ధం.

# కేసీఆర్ లెటర్... దానికోసమేనా..?




హైదరాబాద్, మార్చి 7, :అధికారంలో ఎవరుంటే వారు రాజ్యాంగ వ్యవస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకోవడం, విపక్షాలు ఆరోపిస్తున్నట్లుగా 2014లో మొదలైన అపచారం కాదు. బీజేపీ పుట్టక ముందే ఈ దురాచారం మొదలైంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కాలంలో ఆ పార్టీ రాజ్యాంగ వ్యవస్థలను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించు కుంది. ఇప్పుడు బీజేపీ కూడా అదే పని చేస్తోంది. కాంగ్రెస్ హయాంలో వంద సార్లకు పైగా ఆర్టికల్ 356(రాష్ట్రపతి పాలన) దుర్వినియోగం అయింది. 1959లోనే కేరళలోఇఎమ్ఎస్ నంబూద్రిపాద్ ప్రభుత్వానికి అసెంబ్లీ మెజారిటీ ఉన్నప్పటికీ, కేంద్రం బర్తరఫ్ చేసింది. రాష్ట్రపతి పాలనా విధించింది. ఇక అప్పటి నుంచి కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న కాలంలో వంద సార్లకు పైగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ సహా అనేక రాష్ట్రాలలో ఆర్టికల్ 356 దుర్వినియోగం అయింది. అలాగే, కాంగ్రెస్ హయాంలో సిబిఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల అధికార దుర్వినియోగం గురించి విపక్షాలు విమర్శలు చేయడం కాదు, సాక్షాత్తూ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సిబిఐని 'పంజరంలో చిలక' అని పేర్కొన్నది.ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను రాజకీయ ప్రయోజనాలకు దుర్వినియోగం చేస్తోందని విపక్షాలు చేస్తున్న ఆరోపణలు తప్పని కాదు చేయకూడదనీ కాదు. అయితే ఈ ఆరోపణలను ప్రజలు ఎంత వరకు సీరియస్ గా తీసుకుంటారు అనేదే, ప్రశ్న. ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అరెస్ట్ నేపధ్యంతో ప్రజా తీర్పును గౌరవించాలంటూ ప్రధాని మోడీకి తొమ్మిది విపక్ష పార్టీల నేతలు రాసిన లేఖ రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనంగా మారింది. ఈ లేఖపై నలుగురు సీఎంలు కేసీఆర్, మమతా బెనర్జీ, భగవంత్ మాన్, కేజ్రీవాల్ తో పాటు బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత, జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే, యేపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ సంతకాలు చేశారు. గవర్నర్ వ్యవస్థను రాజకీయం చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. నిజమే కానీ, ఈ లేఖ రాసిన సమయం సందర్భం, అందులోని అంశాలను గమినిస్తే, ప్రజలు విపక్షాల ఆరోపణలను, ఎంతవరకు సీరియస్ గా తీసుకుంటారు అనేది అనుమానమే అంటున్నారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చుట్టూ ఉచ్చు బిగుస్తున్నందునే ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుమార్తె రక్షించుకునేందుకే లేఖాస్త్రాని సంధించారని అంటున్నారు. నిజానికి సిసోడియా అరెస్ట్ నేపధ్యంగా కేసీఆర్, ఇతర నేతలు లేఖ రాసినా కవితను కాపాడుకోవడమే కేసేఆర్ ప్రధాన లక్ష్యమని సామాన్య ప్రజలకు కూడా అర్ధమైందని అంటున్నారు. అయితే ఎవరేమన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. అలాగే ఈ లేఖలో సంతకాలు చేసిన నేతలు పేర్కొన్నట్లుగా, ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలు.. ఎవరు ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారు.

## పాపం...లవర్ ఎంత పనిచేశాడో...?

చెన్నై, మార్చి 7, :ప్రముఖ యువ తమిళ నటి అనికా విక్రమన్ తన ప్రియుడు అనూప్ పిళ్లై పై తీవ్ర ఆరోపణలు చేసింది. తన భాయ్ ఫ్రెండ్ తనపై నిరంతరం దాడి చేస్తున్నాడని ఆరోపించింది. తన పై దాడి చేశాడంటూ ఇటీవల ఆమె తన సోషల్ మీడియా ఖాతాలో పలు ఫోటోలను షేర్ చేసింది. ఈ చిత్రాలలో ఆమె మొఖం, కళ్ళు, చేతులు, ఛాతీపై తీవ్రమైన గాయాలు ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ ఫోటోలతో పాటు అనూప్ పిళ్లై తనను ఎలా వేధిస్తున్నాడు అనే విషయాలను వివరిస్తూ పోస్ట్ చేసింది అనికా. ప్రస్తుతం ఈ ఫోటోలు తమిళ ఇండస్ట్రీలో చర్చనీయాంశమయ్యాయి. ఈ ఫోటోలు చూసి నెటిజన్స్ పలు రకాలుగా స్పందిస్తున్నారు. ఈ చిత్రాలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.గత కొన్నేళ్లుగా అనూప్ పిళ్లై అనే వ్యక్తితో ప్రేమలో ఉన్నాని తెలిపింది అనికా. అయితే అతను తనను అప్పుడప్పుడు ఇష్టారాజ్యంగా హింసిస్తున్నాడని, ప్రతి రోజూ తనను కొట్టేవాడని పేర్కొంది. గత కొన్నేళ్లుగా తాను ఈ బాధను పడుతున్నట్లు చెప్పుకొచ్చింది అనికా. గతంలో కూడా తాను అతనిపై రెండు సార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. మొదట అతను చెన్నైలో తనపై దాడి చేసినపుడు తాను ఫిర్యాదు చేశానని, అయితే అప్పుడు అతను తన కాళ్ళ మీద పడి ఏడ్చి క్షమించమని అడిగాడని దీంతో తాను అతన్ని క్షమించానని చెప్పింది. ఆ తర్వాత మళ్లీ తనపై దాడి చేశాడని అప్పుడు బెంగళూరు లో తాను పోలీస్ ష్టేషన్ లో ఫిర్యాదు చేశానని చెప్పింది. అయితే ఏ పోలీస్ స్టేషన్ లో తాను ఫిర్యాదు చేసింది అనే విషయాన్ని మాత్రం ఆమె చెప్పలేదు. తర్వాత అతను పోలీసులకు డబ్బులు చెల్లించి ఎలాగోలా తప్పించుకున్నాడని చెప్పింది అనికా. పోలీసులు నన్ను ఏమీ చేయలేరు అనే ధైర్యంతో అతను మళ్లీ తనను కొట్టేవాడని తెలిపింది. అందుకే తాను అతన్ని విడిచి పెట్టాలని నిర్ణయించుకున్నానని, కానీ అతను మాత్రం తనను విడిచిపెట్టడం లేదని పేర్కొంది. తనను శారీరకంగా హింసించడమే కాకుండా తనను మానసికంగా కూడా చిత్రహింసలకు గురిచేస్తున్నాడని ఆరోపించింది. తనను షూటింగ్ లకు వెళ్లకుండా ఉండేందుకు తన మొబైల్ ను పలగలకొట్టాడని, అంతకు ముందు తనకు తెలియకుండానే తన ల్యాప్ టాప్ లో వాట్సాప్ కు కనెక్ట్ అయి చూసేవాడని తెలిపింది. అన్నిటికీ మించి ఇప్పుడు తనను, తన కుటుంబాన్నీ చంపేస్తానని బెదిరిస్తున్నాడని వాపోయింది. అతని కొట్టిన గాయాలు కాస్త మెత్తపడ్డాయని, ఇప్పుడు తాను షూటింగ్స్ లలో పాల్గొటున్నానని చెప్పింది. వచ్చే వారం నుంచీ క్రమం తప్పకుండా షూటింగ్ లలో పాల్గొటానని చెప్పింది. అనికా కర్ణాటక లోని బెంగళూరు కు చెందిన అమ్మాయి. తన పాఠశాల విద్యను బెంగళూరు లోనూ కాలేజీ విద్యను చెన్నైలోనూ పూర్తి చేసింది. నటన మీద ఆసక్తితో సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కొన్ని తమిళ సినిమాల్లో నటించింది. 'కె' అనే సినిమా ద్వారా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది ఈ భామ. ఆ తర్వాత 'విషమకరణ్', 'ఎంగ పట్టన్ పార్థియ' మరికొన్ని సినిమాల్లో నటించింది.

# వైఎస్ బ్రాండ్... కాంగ్రెస్ దా... షర్మిళదా..?



హైదరాబాద్, మార్చి 7,:ఎస్ఆర్ బ్రాండ్ ఎవరిది ?. తెలంగాణలో ఇప్పుడు ఈ అంశంపై అటు షర్మిల, ఇటు రేవంత్ రెడ్డి మధ్య రాజకీయ రచ్చ ప్రారంభమయింది. దీనికి కారణం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన తెస్తానంటూ షర్మిల పార్టీ పెట్టుకుని పాదయాత్ర చేస్తూంటే.. రేవంత్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అని.. ఆయన కాంగ్రెస్ పార్టీ ఆస్తి అని ప్రకటిస్తున్నారు. వైఎస్ఆర్ అభిమానులు ఎవరూ కాంగ్రెస్ దాటి పోకుండా ఉండేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇందు కోసం తరచూ వైఎస్ఆర్ ను పొగుడుతున్నారు. ఆయన పథకాలు కాంగ్రెస్ వల్లేనని చెబుతున్నారు. దీంతో తాను ఎవరైతే మద్దతుగా ఉంటారని రాజకీయాల్లోకి వచ్చానో వారందర్నీ రేవంత్ రెడ్డి ప్రణాళిక ప్రకారం దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారన్న అనుమానంతో షర్మిల రంగంలోకి దిగారు.చంద్రబాబు విసిరిన ఎంగిలి మెతుకుల కోసం ఆనాడు వైఎస్సార్ ను ఆజన్మ శత్రువు అన్నది ఈ దొంగ కాదా? మహానేత మరణిస్తే పావురాలగుట్టలో పావురం అంటూ హేళన చేసింది ఈ దగా కోరు కాదా? అని ఆమె ప్రశ్నిస్తున్నారు. ఓటుకు నోటు దొంగను జనాలు నమ్మడం లేదని, మహానేత పేరును వాడకుంటున్న రేవంత్ కుఅభిమానులే బుద్ధి చెప్తారని షర్మిల హెచ్చరించారు. పాదయాత్ర చేసి ప్రభుత్వంపై పోరాటం చేసింది వైఎస్ఆర్ బిడ్డ మాత్రమేనని షర్మిల చెబుతున్నావైఎస్ఆర్ లెగసీ తనది మాత్రమేనని షర్మిల గట్టిగా చెప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సొంతమని రేవంత్ రెడ్డి తరచూ చెబుతున్నారు. ఆయనపై ప్రజల్లో అభిమానాన్ని షర్మిల వైపు పోకుండా.. గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన తన జీవితం అంతా కాంగ్రెస్ కోసమే బతికారని..కాంగ్రెస్ తరపునే పథకాలు ప్రవేశ పెట్టారని.. కాంగ్రెస్ నేతగానే మరణించారని గుర్తుచేస్తున్నారు. అయితే అసలు షర్మిల పార్టీ పెట్టింది.. కాంగ్రెస్ పార్టీ ఓట్లు చీల్చడానికేనని రేవంత్ రెడ్డి నమ్ముతున్నారు. వైఎస్ అభిమానులు.. రెడ్డి సామాజికవర్గం ఓట్లలో కొన్ని అయినా చీల్చితే.. కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని.. అందుకే రేవంత్ రెడ్డి ... షర్మిల పార్టీ వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం జరగకుండా... జాగ్రత్తలు తీసుకుంటున్నారని సందర్భం వచ్చినప్పుడల్లా వైఎస్ఆర్‌ను పొగుడుతున్నారని అంటున్నారు. రేవంత్ వ్యూహం వల్ల తన పార్టీకి మద్దతు ఇస్తారనుకుంటున్న వారు కాంగ్రెస్ పార్టీకే మద్దతుగా నిలిస్తే.. తనకు నష్టం జరుగుతుందని.. వైఎస్ అభిమానులంతా తన వెంటే ఉండాలన్నట్లుగా షర్మిల పిలుపునిస్తున్నారు.

# రానున్న 2024 ఎన్నికలలో హ్యాట్రిక్ కొట్టబోతున్నాం..

## నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 7.(ప్రజా పాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్లో సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధికి ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం సాయంత్రం పట్టణంలోని 14వ వార్డులో పర్యటించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వార్డ్ కు విచ్చేసిన ఎమ్మెల్యే కి వార్డ్ వాసులు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు .ఇంటింటికి వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అభిమాన నేతపై ప్రజలు పూల వర్షం కురిపించి..మంగళ హారతులతో తమ ప్రేమను తెలియజేశారు. మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన మేలును ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం వైయస్సార్ ప్రభుత్వంలో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు చెప్పే మాటలు ప్రజలు మోసపోకుండా జాగ్రత్త పడుతున్నారని అన్నారు. రాజకీయాల్లో అవగాహన లేని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిలు మాట్లాడటం వెరితనంగా ఉందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రతి నియోజకవర్గాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రతి కుటుంబంలో ఒక సభ్యునిగా సీఎం జగన్ ఉన్నాడని అన్నారు. 175 నియోజకవర్గాల్లో కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని , నరసరావుపేట నియోజకవర్గంలో ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వృద్ధాప్య పెన్షన్లు ,వితంతువ పెన్షన్లు ఏర్పాటు చేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని , అమ్మఒడి, చేయూత వంటి పథకాలు ఎంతోమంది పేద పిల్లలు విద్యను అభ్యసించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈరోజు 14వ వార్డులో 70 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోష్ కరమని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రానున్న 2024 ఎన్నికలలో నరసరావుపేటలో మూడోసారి హ్యాట్రిక్ కొట్టబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా



అమలాపురం మార్చి07 ప్రజాపాలన ప్రతినిధి.:అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని స్థానిక కలెక్టరేట్లోని మహిళా ఉద్యోగునులతో అంబేద్కర్ కోనసీమ జిల్లా, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఈరోజు మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని ఆయన ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యో గులను తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు డి సి హెచ్ ఎస్ పద్మ శ్రీ రాణి కలెక్టరేట్ పరిపాలన అధికారి కాశీ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం పట్టణ వైపు వెళ్లిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రమాదాలు నివారించండి



అమలాపురం మార్చి07 ప్రజాపాలన ప్రతినిధి :భట్నవిల్లి–పేరూరు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రమాదాలు నివారణ కొరకు భట్నవిల్లి వద్ద, మరియు ఎర్ర వంతెన సమీపంలో డివైడర్లు, ప్రమాద నివారణ సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సురక్షిత ప్రయాణాలకు అనువుగా బైపాస్ రోడ్డును నిర్మించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, గుత్తేదారులకు రోడ్డు నిర్మాణం మరియు వాహనదారుల రోడ్డు భద్రతపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనుల జాప్యాలపై ఆయన జాతీయ రహదారుల ఇంజనీర్లతో ఆరా తీసి మార్చి నెలాఖరు నాటికి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా ఆదేశించారు. నూతన నంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కేంద్రం అమలాపురం పట్టణంలో ట్రాఫిక్ ను బైపాస్ రోడ్డు మీదుగా మళ్లించి ట్రాఫిక్ రద్దీని క్రమ బద్ధీకరించేందుకు వీలుగా ఈ యొక్క రోడ్డు సదుపాయాన్ని వాహనదారులు, వాహన చోదకులకు అందుబాటులో తేవాలని ఆయన ఆదేశించారు. ఇకపై రోడ్డు నిర్మా ణంలో ఎటువంటి జాప్యాలకు తావు లేకుండా పూర్తి చేసి పట్టణంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు అందుబాటులో తేవాలని అధికారులు ఇంజనీర్లకు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల అథారిటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సాయి శ్రీనివాసు, సహాయక ఇంజనీర్ పురుషోత్తం, స్థానిక మండల తాసిల్దార్ పి శ్రీ పల్లవి, స్థానిక అధికారులు గుత్తేదారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని ఘనంగా సన్మానించిన ఎస్టి నాయకులు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 7. (ప్రజా పాలన ప్రతినిధి): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో , ప్రియతమా నేత ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పక్షపాతి నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ పల్నాడు,బాపట్ల,ప్రకాశం 3 జిల్లాల జోనల్ ఇంచార్జ్ గా ఎన్నికైన పాలపర్తి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ని ఘనంగా సన్మానించడం జరిగింది,ఎమ్మెల్యే కి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన పాలపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారంతో ఈ పదవి వచ్చిందని జోనల్ ఇన్చార్జిగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని మరోసారి రుజువు చేసిందని వెంకటేశ్వరరావు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్టి సామాజిక వర్గానికి చెందిన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## మహిళలు మానసికంగా బలంగా తయారవ్వాలి:ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:మహిళల లేనిదే జననం లేదని, గమనం లేదని, సృష్టిలో అత్యంత ప్రాధాన్యత మహిళలకు ఉందని, ముఖ్యంగా భారత దేశంలో మహిళకు ప్రత్యేక గౌరవం కల్పించి, ఉన్నత స్థానం ఇవ్వడం జరిగిందని. ఎక్కడ స్త్రీలు పూజింప బడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, బిడ్డలకు జన్మనిచ్చి శారీరకంగా బలంగా ఉన్న మహిళలు మానసికంగా కూడా బలంగా తయారవ్వాలని విద్యావేత్త ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుక కళాశాల ప్రిన్సిపాల్ ఇ. చంద్ర నాయుడు అధ్యక్షతన జరిగింది . ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా జగ్గంపేట తహసీల్దార్ బూసి శ్రీదేవి, జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి, ఐ సి డి యస్, సి డి పి ఓ పూర్ణిమ పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత దేశం కర్మభూమి, పుణ్యభూమి, వేదభూమి అని , ఈ భూమి మీద స్త్రీ కి ఉన్న ప్రాధ్యాన్యత అనాది కాలంగా ఉందని అన్నారు. తహసీల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ చిన్న తనం నుండి మగ పిల్లలకు ఆడ పిల్లల పట్ల ఎలా సోదర భావంతో మెలగాలో తెలియజేస్తే ఈరోజు సమాజంలో జరుగుతున్న అకృత్యాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. జడ్పీటీసీ బిందుమాధవి మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం లేదని అమ్మాయిలు మహిళలు ఉన్న ప్రాధాన్యత గుర్తించి మసలు కోవాలని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి అన్నారు. సి డి పి ఓ పూర్ణిమా మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోరాదని చట్ట రీత్యా నేరమని తెలియజేసారు. రఘురామ్ మాట్లాడుతూ స్త్రీలు శారీరికంగా స్త్రీ అనే భావం ఉండాలని ఆలోచనా ధోరణి, తెగువ, ధైర్యం విషయంలో మగవారికి తీసిపోని విధంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే జగన్ ధ్యేయం: బియ్యపు మధుసూదన్ రెడ్డి



శ్రీకాళహస్తి. ప్రజాపాలన న్యూస్ :శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు శ్రీకాళహస్తి మండల సచివాలయ కన్వీనర్లు, గృహసారధుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, మార్చి 18వ తేదీ నుండి నిర్వహించ తలపెట్టిన "మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమాన్ని అందరూ సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల స్టిక్కర్లను వారి గృహాల తలుపులకు అతికించి అభిప్రాయాలను సేకరించాలన్నారు అలాగే గత ప్రభుత్వ పాలనలో పథకాలతో జన్మభూమి కమిటీలు, టిడిపి నాయకులు ఎలా జోబులు నింపుకున్నారో, ప్రస్తుత మన ప్రభుత్వ పాలనలో ఇంటి ముందుటకే పథకాలు వాలంటీర్లు అందజేస్తున్న తీరును చాటి చెప్పాలన్నారు. తద్వారా గత ప్రభుత్వానికి మన వైయస్సార్సీపీ ప్రభుత్వానికి నడుమ ఉన్న తేడాను ప్రజలు గ్రహించేల చేయాలన్నారు. అలాగే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్యాం ప్రసాద్ రెడ్డి మరియు చంద్రశేఖర్ రెడ్డి నీ ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అత్యధిక మెజార్టీ వచ్చేలా చూడాలన్నారు తమ పరిధిలోని గ్రామాలలో పట్టభద్రులను గుర్తించి ఓటు వేయమని అభ్యర్థించాలని కోరారు. జగనన్న అమలు చేస్తున్న పథకాలను అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించాలని, అలాగే దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి సుమారు 6 లక్షల మంది పైగా నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించారని పట్టబద్రుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయ్యాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి సుబ్బారెడ్డి, వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ గోవిందరెడ్డి, ఊట రమేష్, మునిరత్నం,గోపి గౌడ్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 9, 10వ తేదీలలో నిర్వహిస్తున్న ధర్నాకు సిపిఐ సంపూర్ణ మద్దతు



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి. 7:ఉద్యోగ,ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు దోరణితో వ్యవహరించడం సరైన పద్ధతి కాదు.పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలని సకాలంలో జీతాలు చెల్లించాలని ఉద్యోగ ఉపాధ్యాయులు నిర్వహించే బాపట్ల జిల్లా కలెక్టరేట్ల వద్ద ఈనెల 9,10వ తేదీలలో నిర్వహిస్తున్న ధర్నాకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిపిఐ ఏరియా కార్యదర్శి తెలిపారు.

## కేరళలో రెవరెండ్ గౌరవ పధం అందుకున్న పాస్టర్ పినిపే కరుణ కుమార్



అయినవిల్లి మార్చి 07 ప్రజాపాలన ప్రతినిధి:డాక్టర్ బి అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గమైన అయినవిల్లి మండలం ముకేశ్వరం తాడి తాతారావు నగర్ కు చెందినపాస్టర్ పినిపే కరుణ కుమార్, కేరళ లోగోల్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ బీబీసీ మినిస్ట్రీస్ ద్వారా ఆదివారం రెవరెండ్ గౌరవ పధం అందుకున్నారు. కరుణ కుమార్ క్రైస్తవ సువార్త బోధకుడిగాగత 13 సంవత్సరములు దేవుని సేవలో విరామము లేకుండా ప్రయాస పడుచూ ,నాల్గు సంఘ ములకు సంఘ కాపరి గా నడిపిస్తూ, అమలాపురం ఏరియా కు బిబిసి సూపర్ వైజర్ గా కొంతమందికి సేవకులకు నాయకునిగా, పలు ప్రాంతాల్లో ఉజ్జీవ ప్రసంగీకునిగా వాడబడుచు ప్రభు పరిచర్య లో బహు అలుపు ఎరుగని సేవ చేయుచున్న పాస్టర్ పినిపే కరుణ కుమార్ ను , భారత్ బైబిల్ చర్చ్, ముక్తేశ్వరం (టి టి ఆర్ నగర్) సంఘం వారు ఈ మంగళవారం లోగోల్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ బీబీసీ మినిస్ట్రీస్ కేరళ వారు గుర్తించి రెవరెండ్ గా ఆర్డినేషన్ చేసేన శుభసందర్భంగా సంఘ సభ్యులు వారికి అభనందనలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించండి



ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి:మార్చి 13వ తేదీన జరగబోయేఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఏర్పేడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య ఏర్పేడులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్ల పాల్యం సుబ్రహ్మణ్యం రెడ్డి , షణ్ముఖ సుందరం నల్ల పాలెం పవన్ కుమార ముని రాజమ్మ పూజారి రమేష్ కుమార్ తుపాకుల మానస అలంధారి ఈశ్వరి సుధాకర్ తదితరులు ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సేన పల్నాడు జిల్లా అధ్యక్షులుగా గాలి రామిశెట్టి రామకృష్ణ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 7 (ప్రజా పాలన ప్రతినిధి)ఆంధ్ర రాష్ట్ర కాపు సంక్షేమ సేన అధ్యక్షులు, మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులుగా రామిశెట్టి రామకృష్ణ ని నియమించినట్లు కాపు సంక్షేమ సేన ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానం ప్రకారం ఈ మేరకు ఈ రోజు సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాపు సంక్షేమ సేన పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎంపికైన రామి శెట్టి రామకృష్ణ మాట్లాడుతూ తన పై నమ్మకంతో పదవి కట్టబెట్టిన హరిరామ జోగయ్య, జనరల్ సెక్రెటరీ గంధం లక్ష్మీ సత్య శేఖర్ మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులు బండికల్లు శ్యామ్ ప్రసాద్ లకు ఆశీస్సులతో కాపు సంక్షేమ సేన లకు కృతజ్ఞతలు తెలిపారు. కాపు, బలిజల కోసం తాను శక్తివంచన లేకుండా కుల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

## 48 రోజులుగా కోనసాగుతున్న అన్న క్యాంటీన్



గుడివాడ : వెనిగండ్ల పౌండేషన్ అధినేత ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న క్యాంటీన్కు ప్రజల నుండి రోజురోజుకు విశేష ఆదరణ లభిస్తుంది. మంగళవారం స్థానిక బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ద్వారా పులుపురుకు ఉచితంగా భోజనాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు సోనీ, బొంబాయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఇక్కడ వెంకటేష్ మహా.. అక్కడ అతను



రెండు రోజులుగా టాలీవుడ్ యువ దర్శకుడు వెంకటేష్ మహా తెలుగు సోషల్ మీడియాలో టాప్ ట్రెండింగ్ టాపిక్గా మారిపోయాడు. ఒక రౌండ్ టేబుల్ ఇంటర్వ్యూ సందర్భంగా కమర్షియల్ సినిమాల మీద వెటకారాలు ఆడుతూ అతను చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారానికే దారి తీశాయి. ముఖ్యంగా ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే అతి పెద్ద కమర్షియల్ సక్సెస్లో ఒకటిగా నిలిచిన 'కేజీఎఫ్' సినిమా గురించి అతను చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.మరికొన్ని వ్యాఖ్యలు కూడా విమర్శలకు దారి తీశాయి. తన మాటలను అర్థం చేసుకున్న కన్నడిగులు వెంకటేష్ మహా మీద విరుచుకుపడుతున్నారు. కేజీఎఫ్ సక్సెస్ చూసి టాలీవుడ్ దర్శకులు ఓర్వలేకపోతున్నారని.. ప్రశాంత్ నీల్ మీద అక్కసుతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని వాళ్లు ఎద్దేవా చేస్తున్నారు.ఇదే సమయంలో ఒక కన్నడ స్టార్ హీరో మన దర్శక ధీరుడు రాజమౌళి గురించి చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశం అవుతున్నాయి.కన్నడలో పెద్ద స్టార్ హీరోల్లో దర్శన్ ఒకడు. మనం పది ఇరవై ఏళ్ల ముందు తీసిన రొటీన్ రొడ్డకొట్టుడు మాస్ మసాలా సినిమాలనే అతను ఇప్పటికీ రిపీట్ చేస్తుంటాడు. మన మసాలా సినిమాలను రీమేక్ చేయడం.. సొంతంగా కూడా అలాంటి రొటీన్ సినిమాలే చేయడం.. ఇదీ దర్శన్ వరస.ఐతే తాజాగా ఒక ఇంటర్వ్యూలో రాజమౌళిని తక్కువ చేసేలా మాట్లాడాడు దర్శన్. రాజమౌళి పేరెత్తగానే అందరూ ఆహా ఓహో అంటుంటారని.. ఆయనేమీ ఎక్స్ట్రార్డినరీ డైరెక్టర్ కాదని దర్శన్ అన్నాడు. రాజమౌళి కేవలం ఒక దర్శకుడు మాత్రమే అని అతనన్నాడు.ఐతే దర్శన్ చేసే సినిమాలు ఎంత మూసగా ఉంటాయో అందరికీ తెలిసిందే కాబట్టి.. అలాంటి హీరో మగధీర ఈగ బాహుబలి ఆర్ఆర్ఆర్ చిత్రాలతో ఇండియన్ సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన రాజమౌళి గురించి ఇలా మాట్లాడ్డం ఏంటంటూ మన ఫ్యాన్స్ అతడి మీద విరుచుకుపడుతున్నారు. ఓవైపు కన్నడిగులు వెంకటేష్ మహాను టార్గెట్ చేస్తుంటే.. అదే సమయంలో మన వాళ్లు దర్శన్ను లక్ష్యంగా చేసుకున్నారు.

## "హరిహర వీరమల్లు" షూట్ పై లేటెస్ట్ బజ్.!





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నిధి అగర్వాల్ హీరోయిన్ గా విలక్షణ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా సినిమా "హరిహర వీరమల్లు" కూడా ఒకటి. మరి పవన్ కెరీర్ లో మొదటి పాన్ ఇండియా సినిమా ఇది కావడం భారీ బడ్జెట్ తో ప్లాన్ చేస్తుండడంతో పవన్ కెరీర్ లో ఈ ప్రాజెక్ట్ ప్రతిష్టాత్మకంగా మారింది.అయితే ఇప్పుడు పవన్ ఈ సినిమా మినహా మిగతా సినిమాల షూటింగ్స్ లో బిజీగా ఉండగా ఈ సినిమా సంగతి ఏంటా అని చాలా మంది అనుకుంటున్నారు. అయితే లేటెస్ట్ గా సినిమా షూట్ కి సంబంధించి లేటెస్ట్ అప్డేట్ తెలుస్తుంది. ఏ సినిమాకి అయితే ఇంకా దాదాపు 20 నుంచి 40 రోజుల మేర షూటింగ్ బాలన్స్ ఉందట.అలాగే వి ఎఫ్ ఎక్స్ పార్ట్ ఎక్కువగా ఉంటుంది అని అలాగే పవన్ ఎప్పుడు జాయిన్ అవుతారు అనేది ఈ మార్చ్ 14 తర్వాత అయితే క్లారిటీ రానుంది అని పవన్ వర్గాలు చెప్తున్నాయి. మరి పవన్ జాయిన్ అయ్యే దాని బట్టి షూట్ పై అయితే మరింత క్లారిటీ రానుంది అని చెప్పాలి.

## జనాలు హిట్ చేసినా.. ఇంత పెంట అవసరమా?



ఇటీవల కాలంలో సినిమా ఇండస్ట్రీలో సక్సెస్ రేటు చాలావరకు తగ్గిపోయింది అనే కామెంట్స్ కూడా ఎక్కువగానే వస్తున్నాయి. ఒకవేళ ఆ సినిమా చాలామంది జనాలు చూసి సక్సెస్ అయినా కూడా వాటిని నిందించే ప్రయత్నం చేస్తున్నారు. వెంకటేష్ మహా చేసిన కామెంట్స్ ఏ స్థాయిలో వైరల్ అవుతున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక కేజీఎఫ్ సినిమానే కాదు గతంలో చాలా కమర్షియల్ సినిమాలు ఇంతకంటే కమర్షియల్ జోన్ లో వచ్చాయి. కంటెంట్ అనేది అసలు ఎవరికి అవసరం అనే విషయం కూడా ఇప్పుడు పరిగణలోకి తీసుకుంటున్నారు.ఒక సినిమా అనేది సగటు ఆడియన్ ఎందుకు చూడాలి అనే ఆలోచనను ఎవరు నిర్ణయించాలి? అసలు ఆడియన్స్ దృష్టి కోణం పై జడ్జిమెంట్ ఎందుకు? అసలు ఎలాంటి సినిమా చూడాలి? ఏ సినిమా చూడాలి అనే నిర్ణయం కూడా ఒకరి చేతిలో ఉండాలా? అనే ప్రశ్న రాకుండా ఉండదు. ఇటీవల కేజీఎఫ్ సినిమాపై దర్శకుడు వెంకటేష్ మహా చేసిన వ్యాఖ్యలు కరెక్ట్ అని మరికొందరు కూడా కామెంట్ చేస్తున్నారు.నిజానికి వెంకటేష్ చెప్పింది కరెక్ట్ కావచ్చు. చాలామంది తిడుతున్న తర్వాత కూడా ఆయన నేను చెప్పింది కరెక్ట్ అని ఒప్పుకుంటున్నారు. కాకపోతే వాడిన భాష కరెక్ట్ కాకపోవచ్చు అని మళ్లీ ఆ విషయంలో క్షమాపణ చెప్పేందుకు ప్రయత్నం చేస్తున్నారు.అయితే వెంకటేష్ చెప్పింది కరెక్ట్ అనే విషయం గురించి ఆలోచిస్తే.. కేజీఎఫ్ క్యారెక్టర్ నీచ్ కమీన్ కుత్తే అంటూ అందులో ఉన్న తల్లిపాత్ర కూడా కరెక్ట్ కాదు అంటూ అలాంటి పాత్రలను చూసి జనాలు చప్పట్లు కొట్టడం అనేది కూడా కరెక్ట్ కాదు అని ఆయన మాట్లాడిన విధానం ఎంత మాత్రం కరెక్ట్ కాదు. ఆ సినిమా కథ గురించి చెబుతూ.. జనాలు చప్పట్లు కొట్టారు అని వెంకటేష్ మహా అన్నాడు. అంటే జనాలకు సినిమా చూడడం రాదా?.. రానిదే మంచి అంశాలు ఉన్న ఎన్నో సినిమాలు హిట్ అయ్యాయా? జాతిరత్నాలు సినిమాలో నిజానికి ఏమి కంటెంట్ లేదు అంటారు. అయినా జనాలు చూసి నవ్వుకుని హ్యాపీగా బయటకు వచ్చారు. అలాంటి సినిమా నచ్చనంత మాత్రానా.. సినిమాను మెచ్చిన వాళ్ళు కూడా నచ్చలేదు అని అనడం ఎంతవరకు కరెక్ట్ అనేది వారే ఆలోచించుకోవాలి. సగటు ప్రేక్షకుడు ఎవరైనా సరే బయట ప్రపంచాన్ని మర్చిపోయి ఒక 200 రూపాయలతో రెండు గంటలు సమయాన్ని వెచ్చించాడు అంటే ఆ సినిమా తనను తాను మర్చిపోయేలా చేయాలి అని అనుకుంటాడు. అలాంటి ఆడియోన్ చప్పట్లు కొట్టడం ఈలలు వేయడం అనేది అతని ఇష్టం. కేరాఫ్ కంచరపాలెం సినిమా అతనికి అలాంటి ఆనందాన్ని ఇవ్వలేదు అంటే అది అతని సమస్య కాదు. అతనికి ఏ సినిమా నచ్చితే ఆ సినిమాకు వెళ్తాడు. ఆ విషయంలో ఎవరు కూడా ఆడియన్స్ ను నిందించేందుకు అర్హులు కాదు.ఒకప్పుడు సుకుమార్ కూడా వన్ నేనొక్కడినే విషయంలో ఆడియన్స్ పై ఒక విధంగా ఇదే తరహాలో అప్సెట్ అయ్యాడు. కానీ ఆ తర్వాత ఆయన అసలు ఎక్కువ మంది ఆడియన్స్ నా సినిమా చూడాలి అంటే నేను ఏం చేయాలి అనే విధంగా ఆలోచించి మళ్లీ చేసిన పొరపాట్లు చేయకుండా రంగస్థలం పుష్ప సినిమాలను తెరపైకి తీసుకువచ్చాడు.

## "సార్పట్ట 2" కి అతడి వర్క్ ఉండదా?





గత కరోనా టైం లో అనేక ఇంట్రెస్టింగ్ చిత్రాలు అన్నీ కూడా ఓటిటి లోనే రిలీజ్ అయ్యిన సంగతి తెలిసిందే. వాటిలో కొన్ని చిత్రాలు మాత్రం థియేటర్స్ లో రిలీజ్ చేసి ఉంటే బాగున్ను అని ఫీల్ అయ్యినవారు కూడా చాలా మంది ఉన్నారు. మరి అలాంటి చిత్రాల్లో దర్శకుడు పా రంజిత్ ఆర్య హీరోగా చేసిన ఇంట్రెస్టింగ్ పీరియాడిక్ బాక్సింగ్ డ్రామా "సార్పట్ట" కూడా ఒకటి. అయితే ఈ చిత్రం పా రంజిత్ కెరీర్ లో బెస్ట్ వర్క్ గా నిలవగా తెలుగు ఆడియెన్స్ ని కూడా ఈ చిత్రం అమితంగా ఇంప్రెస్ చేసింది.అయితే నిన్ననే ఈ క్రేజీ ప్రాజెక్ట్ కి రెండో భాగాన్ని కూడా అనౌన్స్ చేయగా ఈ అప్డేట్ క్రేజీ గా మారింది. అయితే ఈ అనౌన్సమెంట్ తో పాటుగా ఓ ఊహించని టాక్ కూడా తమిళ సినీ వర్గాల నుంచి అయితే మొదలైంది. మొదటి సినిమాకి తన మ్యూజిక్ తో ప్రాణం పోసిన సంతోష్ నారాయణన్ అయితే ఈ కొత్త సినిమాకి వర్క్ చేయడం లేదని రూమర్స్ తమిళ్ సినీ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది.

## సల్మాన్ ఖాన్ సినిమాలో రామ్ చరణ్



సల్మాన్ ఖాన్ హీరోగా పూజా హెగ్డే హీరోయిన్ గా కిసీ కా భాయ్ కిసీ కా జాన్ అనే ఒక సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన కాటమరాయుడు సినిమాకి ఇది హిందీ రీమేక్ అనే ప్రచారం ఉంది. కానీ నిజానికి కాటమరాయుడు సినిమానే తమిళ సినిమా 'వీరమ్'కు తెలుగు రీమేక్. ఇప్పుడు అదే సినిమాని హిందీలో సల్మాన్ ఖాన్ ఫిలింస్ బ్యానర్ పై సల్మాన్ ఖాన్ స్వయంగా నిర్మిస్తూ హీరోగా నటిస్తున్నారు. ఫర్హాద్ సమీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సల్మాన్ ఖాన్ తో వెంకటేష్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఏప్రిల్ 4వ తేదీన విడుదల కాబోతున్న ఈ సినిమాకి సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త తెరమీదకు వచ్చింది. అదేమిటంటే ఈ సినిమాలో రామ్ చరణ్ కూడా కనిపించబోతున్నాడు. ఈ మధ్య కాలంలో బాలీవుడ్ హీరోలు తెలుగు సినిమాల్లో కనిపించడం... తమిళ హీరోలు... తెలుగు సినిమాల్లో కనిపించడం ఇలా భాషకు సంబంధం లేకుండా ఏ హీరోలు ఇతర హీరోల సినిమాల్లో అతిథి పాత్రలో నటించడానికి ఏమాత్రం వెనకాడడం లేదు.సల్మాన్ ఖాన్ కూడా మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన గాడ్ ఫాదర్ సినిమాలో ఆయన ముఖ్య అనుచరుడి పాత్రలో కనిపించాడు. గాడ్ ఫాదర్ సినిమా సూపర్ హిట్ అయిన సమయంలో రామ్ చరణ్ కూడా తన రుణం తీర్చుకుంటానంటూ అప్పట్లో సల్మాన్ ఖాన్ కు మాటిచ్చాడు. ఈ తరుణంలోనే సల్మాన్ ఖాన్ సినిమాలో రామ్ చరణ్ ఒక స్పెషల్ సాంగ్ లో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్న ఈ సాంగ్ లో సల్మాన్ ఖాన్ వెంకటేష్ పూజా హెగ్డే సహా రామ్ చరణ్ కూడా కనిపించబోతున్నారని తెలుస్తోంది. ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ తేజ క్రేజ్ ఇప్పుడు విశ్వవ్యాప్తమైంది. అలాంటి రామ్ చరణ్ క్రేజ్ తనకి కూడా కలిసి వస్తుందని సల్మాన్ ఖాన్ భావిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఇందులో నిజా నిజాలు ఎంతవరకు ఉన్నాయ్ అనేది కాలమే నిర్ణయించాలి మరి.

## సూర్య 42" ఊహలకు మించే ఉంటుందా?




ప్రస్తుతం మన సౌత్ ఇండియా సినిమా దగ్గర భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా వస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో స్టార్ హీరో సూర్య హీరోగా నటిస్తున్న చిత్రం కూడా ఒకటి. సూర్య కెరీర్ లో 42వ సినిమాగా దర్శకుడు శివ తెరకెక్కిస్తున్న చిత్రం మాసివ్ బడ్జెట్ తో తెరకెక్కుతుంది. అయితే ఈ భారీ ప్రాజెక్ట్ పై సినీ వర్గాల నుంచి ఇంట్రెస్టింగ్ న్యూస్ తెలుస్తుంది. ఆల్రెడీ ఈ సినిమాపై ఉన్న అంచనాలకి తగ్గట్టు గానే ఇంకా చెప్పాలంటే అంతకు మించే లెవెల్లో సినిమా వస్తుందట.అంతే కాకుండా సినిమాలో చాలా ఆశ్చర్యకర అంశాలు ఉంటాయని. అలాగే సినిమా భారీ స్కేల్ లో చాలా గ్రాండ్ గా ఊహించని లెవెల్లో ఉంటుంది అని అంతేకాకుండా ఇటీవల వచ్చిన పలు బిగ్గెస్ట్ చిత్రాల్లో ఒకటిగా ఇది ఉంటుంది అని అంటున్నారు. అంటే ఓ లార్జర్ దన్ లైఫ్ టైప్ సినిమాల్లో ఒకటిగా ఇది ఉండనుంది అని టాక్. ఆల్రెడీ మోషన్ పోస్టర్ తోనే మేకర్స్ ఎనలేని హైప్ తీసుకొచ్చింది. మరి సినిమా అయితే ఏ లెవెల్లో ఉంటుందో చూడాలి.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| | | Cherukupalli | 79958 56068 |
| Vijayawada | 76600 27670, 900062111 | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989